andhrajyothy.com

ఆంధ్రజ్యోతి

కామారెడ్డి జిల్లా వార్తలు

5

ఆదివారం 7 సెప్టెంబరు 2025





కామారెడ్డి జిల్లా కేంద్రంలో నిమజ్జనానికి తరులుతున్న గణనాథులు

వినాయక.. సెలవిక

- గణపతి బొప్ప మోరియా అంటూ జయజయ ధ్వనాల మధ్య గణపయ్యకు ఘనంగా వీడ్కోలు
- కామారెడ్డి జిల్లా కేంద్రంలో ప్రశాంతంగా ముగిసిన గణేష్ నిమజ్జన శోభాయాత్ర
- నిమజ్జనోత్సవాన్ని పర్యవేక్షించిన ఎస్పీ, ఏఎస్పీ
- నిమ్మజన వేడుకల్లో రెండు చోట్ల అపశ్రుతి

కామారెడ్డి టౌన్, సెప్టెంబరు 6(ఆంధ్రజ్యోతి): గంగమ్మ చెంతకు గణపయ్య చేరారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలో గత 11 రోజులుగా పూజలందుకున్న గణపయ్యకు భక్తజనం బాయ్.. బాయ్.. గణేశా అంటూ ఘనంగా వీడ్కోలు పలికారు. గణపతి బొప్పా మోరియా.. ఆదా లడ్డు చోరియా...!! అంటూ కేరింతలు, నృత్యాలు చేస్తూ, ఈలలు వేస్తూ నిమజ్జనానికి గణనాథులను తరలించారు. కామారెడ్డి జిల్లా కేంద్రం పరిధిలోని టేక్రియాల్ సమీపంలో గల పెద్ద చెరువులో శనివారం అర్ధరాత్రి వరకు గణేష్ నిమజ్జనోత్సవం శాంతియుతంగా ప్రశాంత వాతావరణంలో నిర్వహించారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలోని వివిధ గల్లీల్లో వెలసిన గణనాథులను వాహనాల్లో ఉంచి డప్పు చప్పుళ్ల, బ్యాండ్ మేళాలు, వివిధ వేషధారణలు, కళారూపాల మధ్య తరలించారు. ఉదయం నుంచి తరలివెళ్లిన గణనాథులను చెరువు వద్ద నిమజ్జనం చేసేందుకు భారీ క్రేన్లను ఏర్పాటు చేశారు. అలాగే చిన్న వాటిని నిమజ్జనం చేసేందుకు డోజర్ ట్రాక్టర్లు, గజ ఈతగాళ్లతో పాటు ప్రత్యేక మున్సిపల్ సిబ్బందిని నియమించారు. అంతేగాకుండా నిమజ్జన ప్రదేశంలో చుట్టూ బారీకేడ్లు ఏర్పాటు చేసి ప్రజలను, భక్తులను పోలీసులు అదుపు చేశారు. నిమజ్జన కార్యక్రమాలను కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్, ఎస్పీ రాజేష్ చంద్ర, ఏఎస్పీ చైతన్యరెడ్డిలు పర్యవేక్షించారు. నిమజ్జనం జరిగే ప్రాంతంలో భక్తులను, ప్రజలను రానియకుండా పోలీస్ సిబ్బందితో పాటు ఇతర సిబ్బందిని నియమించారు. గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచారు. సుమారు 400లకు పైగా గణనాథులను నిమజ్జనం చేశారు. దారి పొడవునా ప్రత్యేకంగా పోలీస్ సిబ్బందిని ఏర్పాటు చేసి సమయాన్ని వృథా చేయకుండా గణనాథుల ఊరేగింపును కొనసాగించారు. నిమజ్జన ప్రదేశంలో రెవెన్యూ, మున్సిపల్, విద్యుత్ సిబ్బంది దగ్గరుండి చూపరులను, గణేష్ మండళ్ల నిర్వాహకులను చెరువులోకి వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. దీంతో యదావిధిగా నిమజ్జనం ప్రశాంత వాతావరణంలో కొనసాగింది. నిమజ్జనోత్సవం ప్రశాంతంగా ముగియడంతో పోలీస్ అధికారులు, ఉత్సవ సమితి ప్రతినిధులు ఊపిరి పీల్చుకున్నారు. వినాయక నిమజ్జన ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహించడంతో పాటు (మిగతా 8వ పేజీలో)



టేక్రియల్ చెరువులో వినాయక విగ్రహాన్ని నిమజ్జనం చేస్తున్న దృశ్యం





బందోబస్తును పర్యవేక్షిస్తున్న ఏఎస్పీ చైతన్యరెడ్డి



బ్యాండ్ మేళాలతో నృత్యాలు చేస్తున్న యువకులు



బీబీపేట ఎంపీడీవో కార్యాలయంలో జాబితా వేస్తున్న ఎంపీడీవో

ముసాయిదా ఓటరు జాబితా ప్రచురణ

దోమకొండ, (బీబీపేట) సెప్టెంబరు 6(ఆంధ్రజ్యోతి): ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల ప్రక్రియలో భాగంగా రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు శనివారం దోమకొండ, బీబీపేట మండలాల్లోని మండల పరిషత్ కార్యాలయ నోటీసు బోర్డుపై ఓటరు జాబితా, పోలింగ్ కేంద్రాల ముసాయిదా జాబితాలను ప్రచురించినట్లు బీబీపేట, దోమకొండ ఎంపీడీవోలు పూర్ణచంద్రదోయ కుమార్, ప్రవీణ్ కుమార్‌లు తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంతో పాటు మండలాల్లోని అన్ని గ్రామ పంచాయతీల నోటీసు బోర్డుపై కూడా ప్రచురించినట్లు తెలిపారు. ఇట్టి జాబితాపై అభ్యంతరాలు ఉంటే ఈ నెల 8వరకు తెలపాలని సూచించారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి



రాంపూర్‌లో సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పిస్తున్న ఆరోగ్య సిబ్బంది

లింగంపేట, సెప్టెంబరు 6 (ఆంధ్రజ్యోతి): సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు రాంబాయి అన్నారు. ఆమె శనివారం లింగంపేట మండలంలోని రాంపూర్‌లో సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. భారీ వర్షాల కారణంగా ప్రజలు తమ ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని తెలియజేశారు. ఇంటి పరిసర ప్రాంతాల్లో పాత ఇనుప సామాన్లు, ప్లాస్టిక్ సామాన్లు, కొబ్బరి చిప్పలు, రోళ్లు, పాత టైర్లు ఇవన్నీ దోమల ఉత్పత్తి కేంద్రాలని తమ ఇంటి పరిసరాల్లో ఇలాంటి వస్తువులను ఉంచవద్దని వారు తెలిపారు. కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్త సునిత, పంచాయతీ కార్యదర్శి మమత, లక్ష్మణ్, లక్ష్మి ఆశా కార్యకర్తలు ఉన్నారు.

బీసీ రిజర్వేషన్‌ల బహిరంగ సభ

- 15న కామారెడ్డిలో బీసీ రిజర్వేషన్ల అమలుపై సంబరాల సభ
- 42 శాతం బీసీ రిజర్వేషన్ల అమలుపై చట్టసభల్లో ఏకగ్రీవ తీర్మానం
- ప్రస్తుతం గవర్నర్, రాష్ట్రపతి వద్ద బిల్లు పెండింగ్
- బీసీ రిజర్వేషన్లపై సంబరాలకు సిద్ధం అవుతున్న కాంగ్రెస్
- నేడు ఉమ్మడి జిల్లాల ముఖ్యనేతలతో కామారెడ్డిలో సన్నాహక సమావేశం నిర్వహణ
- సన్నాహక సమావేశానికి హాజరుకానున్న మంత్రులు సీతక్క పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి



ప్రభుత్వ సలహాదారు షబ్బీర్‌అలీ నివాసంలో సమావేశమైన టీపీసీసీ అధ్యక్షుడు, మంత్రులు

కామారెడ్డి, సెప్టెంబరు 6(ఆంధ్రజ్యోతి): గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ కామారెడ్డి వేదికగా బీసీ డిక్లరేషన్‌ను ప్రకటించిన విషయం తెలిసిందే. డిక్లరేషన్ హామీలో భాగంగా స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌లు కల్పించి ఎన్నికలకు పోవాలని అధికార కాంగ్రెస్ భావిస్తోంది. దీంతో ప్రభుత్వం శాసనసభ, శాసన మండలిలో బీసీ రిజర్వేషన్లపై బిల్లు ప్రవేశపెట్టి ఏకగ్రీవ తీర్మానం చేసింది. ఈ తీర్మాన బిల్లును ప్రభుత్వం గవర్నర్, రాష్ట్రపతికి నివేదించింది. ప్రస్తుతం వారి వద్ద పెండింగ్‌లో ఉంది. వారి నుంచి క్లియరెన్స్ రాకపోతే పార్టీ పరంగానైన 42 శాతం రిజర్వేషన్‌లు కల్పించాలని కాంగ్రెస్ ఆలోచిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌లు కల్పించామంటూ కాంగ్రెస్ సంబరాలు నిర్వహించేందుకు సిద్ధమైంది. బీసీ డిక్లరేషన్ ప్రకటించిన కామారెడ్డి వేదికగానే రిజర్వేషన్ల అమలు సంబరాలు జరపాలని నిర్ణయించింది. ఈ నేపథ్యంలో కామారెడ్డిలో కాంగ్రెస్ అగ్రనేతలు మల్లికార్జున్‌ఖర్గే, రాహుల్‌గాంధీలతో బహిరంగసభను నిర్వహించనున్నట్లు ఆ వర్గాలు పేర్కొంటున్నారు. ఇందులో భాగంగానే శనివారం (మిగతా 8వ పేజీలో)

నిజాంసాగర్‌కు కొనసాగుతున్న వరద

- మూడు వరద గేట్ల ద్వారా మంజీరాకు 16.365 క్యూసెక్కుల నీటి విడుదల
- ప్రధాన కాలువ వెంట 1500 క్యూసెక్కుల నీరు పంటలకు విడుదల



7లో..

విద్యార్థులకు అర్థవంతంగా బోధించాలి

- ప్రతీ ఉపాధ్యాయుడు విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి కృషి చేయాలి
- ఎంఈవో నాగేశ్వరరావు



12లోగా వర్షాల వల్ల కలిగిన

నష్టాల రిపోర్టు అందించాలి

- కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్



టెలి కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్

కామారెడ్డి టౌన్, సెప్టెంబరు 6(ఆంధ్రజ్యోతి): జిల్లాలో కురిసిన అధిక వర్షాల వల్ల జరిగిన నష్టానికి గల కారణాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి ఈనెల 12లోగా రిపోర్టు అందజేయాలని కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు. శనివారం బాన్సువాడ సబ్ కలెక్టర్, కామారెడ్డి, ఎల్లారెడ్డి ఆర్డీవోలు, ఇరిగేషన్, ఆర్అండ్‌బీ, పంచాయతీరాజ్, వ్యవసాయ, హౌసింగ్, పంచాయతీశాఖల అధికారులతో టెలికాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. ఈనెల 4న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పర్యటన సందర్భంగా కలెక్టరేట్‌లో నిర్వహించిన సమీక్ష సమావేశంలో వరదల నియంత్రణకు శాశ్వత పరిష్కారాలను చూపాలని ఆదేశించారని తెలిపారు. భవిష్యత్తులో ఎలాంటి వరదలు సంభవించిన నష్టం తీవ్రత తగ్గించేలా ప్రణాళిక బద్ధంగా పనులు చేపట్టాలని ఆదేశించారన్నారు. శాశ్వత పరిష్కారం కోసం లోతట్టు ప్రాంతాలు, ఈ మధ్య అధిక వర్షాలతో దెబ్బతిన్న పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని కాలనీల్లో, ఆవాసాలలో వరద తీవ్రత రావడానికి కారణం గుర్తించి ఆక్రమణలను తొలగించాలని సూచించారు. సీఎం ఆదేశించిన విధంగా జిల్లాలో వరదలతో దెబ్బతిన్న వాటిని పునరుద్ధరించేందుకు వెంటనే చేయాల్సిన పనులకు, శాశ్వత పనులకు మరోసారి ప్రతిపాదనలు సమర్పించాలని తెలిపారు. డివిజన్ స్థాయిలో సబ్ కలెక్టర్, ఆర్డీవోల నేతృత్వంలో కమిటీని పోలీసు, ఇరిగేషన్, మున్సిపల్, మండల స్థాయి అధికారులు, టౌన్ ప్లానింగ్ అధికారులతో ఏర్పాటు చేసి దెబ్బతిన్న ఇరిగేషన్ ప్రాజెక్ట్‌లు, రహదారులు, పంటచేన్లు, గృహాలు, వరద బాధిత గ్రామాలు, కాలనీలను సందర్శించి ఆయా వనరులు దెబ్బ తినడానికి గల కారణాలను తెలుసుకుని భవిష్యత్తులో తీవ్ర నష్టం సంభవించకుండా శాస్త్రీయంగా సలహాలు, సూచనలు అందించాలని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా దెబ్బతిన్న దాదాపు 1600 ఇళ్లను పరిశీలించి అర్హత ఉన్న వారికి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పథకం కోసం ప్రపోజల్ చేయాలని ఆదేశించారు.

క్రైం సమాచారం

మెండోర చేరుకున్న అన్వేష్‌రెడ్డి మృతదేహం


అన్వేష్‌రెడ్డి మృతదేహం

మెండోర, సెప్టెంబరు, 6(ఆంధ్ర జ్యోతి): మండల కేంద్రానికి చెందిన అన్వేష్ రెడ్డి గత నెల 27 వ తేదీన ఐర్లాండ్ దేశంలో గుండె పోటుతో మృతి చెందిన విషయం తెలిసిందే. శనివారం ఐర్లాండ్ నుంచి మెండో రాకు అన్వేష్‌రెడ్డి మృత దేహం చేర గానే కుటుంబ సభ్యులు, బంధువులు, మిత్రులు కన్నీటి పర్యాంతం అయ్యారు. అన్వేష్‌రెడ్డి అంతిమ యాత్రలో రోదనలు మిన్నంటాయి. తోటి మిత్రుడు లేరని విషయాన్ని మిత్రులు జీర్ణించుకో లేకపోయారు. అన్వేష్‌రెడ్డి అంత్రక్రియల్లో ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు.

గుర్తుతెలియని వ్యక్తి దారుణ హత్య

సుభాష్‌నగర్, సెప్టెంబరు 6 (ఆంధ్రజ్యోతి):నగరంలోని 1వ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గుర్తుతెలియని వ్యక్తి హత్యకు గురైనట్లు 1వటౌన్ ఎస్‌హెచ్‌వో రఘుపతి తెలిపారు. శుక్రవారంరాత్రి నగరంలోనిరైల్వేస్టేషన్ ఎదురుగా ఉన్న శ్రీనివాస్ కిరాణా దుకాణం ముందు ఓవ్యక్తి మృతదేహం పడి ఉన్నట్లు సమాచారం రాగా అతన్ని మెడచుట్టూబట్ట, సుతిలితో ఉరిబిగించి ఊపిరి ఆడకుండా చంపినట్లు కనపడిందని అతని ఒంటిపై బ్లాక్ కలర్ షర్ట్, గ్రేకలర్ ప్యాంట్ ధరించి ఉన్నాడని మృతదేహం వద్ద ముస్లీం టోపీ ఉందని వయస్సు 50-55 సంవత్సరాల మధ్య ఉంటుందని పోలీసులు తెలిపారు. బిక్షాటన చేసే వ్యక్తిగా ఉన్నాడని ఈ ఘటనపై కిరాణా షాపు యజమాని ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న ట్లు ఎస్‌హెచ్‌వో తెలిపారు.ఈ వ్యక్తికి సంబంధించిన సమాచారం తెలిస్తే 1వ టౌన్ పోలీస్ స్టేషన్‌లో లేదా 8712659714 నెంబర్‌ను సంప్రదించా లన్నారు.

అనుమానాస్పదస్థితిలో ఒకరి మృతి

● ఘటన స్థలానికి వెళ్లిన బోధన్ పోలీసులు

బోధన్,సెప్టెంబరు6(ఆంధ్రజ్యోతి): తెలంగాణ, మహరాష్ట్ర అంతర్రాష్ట్ర పాత బ్రిడ్జిపై శనివారం ఉదయం ఓ వ్యక్తి అనుమానస్పద స్థితిలో మృతి చెందిన ఘటన చోటు చేసుకుంది. బ్రిడ్జికి టవాల్ కట్టి వేలాడుతూ మృతదేహం కనిపించింది. దీంతో గ్రామస్థులు బోధన్ పోలీసులకు సమాచారం అందించారు. బోధన్ పోలీసులు ఘటన స్థలానికి చేరుకున్నారు. మహరాష్ట్ర పరిధిలోకి ఈ బర్డర్ వస్తుందని మహరాష్ట్ర పోలీసులు సైతం ఘటన స్థలానికి చేరుకుని మృతదేహన్ని పోస్టుమార్టం నిమిత్తం బిలోలి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడి కార్లపాటకు చెందిన వ్యక్తిగా గుర్తించామని అక్కడి పోలీసులు తెలిపారు. ప్రస్తుతం అనుమానస్పద మృతిగా కేసు నమోదు చేశామని, హత్యనా, ఆత్మహత్యనా అన్ని కోణాల్లో విచారణ చేపట్టి త్వరలో పూర్తి వివరాలు వెల్లడిస్తామని మహరాష్ట్ర పోలీసులు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో యవకుడి మృతి


మెండోర, సెప్టెంబరు, 6(ఆంధ్రజ్యోతి): పోచంపాడ్ ఎక్స్‌రోడ్డు 44వ జాతీయ రహదారిపై శుక్రవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో సోన్ మండలం గాంధీ నగర్ గ్రామానికి చెందిన సాస్కిన్ అభినవ్(25) మృతి చెందినట్లు ఎస్సై సుహాసిని తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం మృతుడు ఇద్దరు మిత్రులతో కలిసి ద్విచక్ర వాహనంపై ఎస్సారెస్పీ ప్రాజెక్టులో చేపటు పట్టడానికి వచ్చి రాత్రి తిరుగు ప్రయాణంలో వెళ్ళే క్రమంలో ఎక్స్‌రోడ్డు వద్ద రోడ్డు దాటుతుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొని అక్కడిక్కడే మృతి చెందాడని, మరో ఇద్దరికి తీవ్ర గాయాలు కావడంతో నిర్మల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారని, మృతుడి బంధువులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

బాల్ బాడ్మింటన్ పోటీలకు రెంజల్ విద్యార్థులు


విద్యార్థులను అభినందిస్తున్న దృశ్యం

రెంజల్, సెప్టెంబర్6: సబ్ జూనియర్ బాల్‌బాడ్మింటన్ రాష్ట్ర స్థాయి పోటీలకు రెంజల్ పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు పీడీ కృష్ణమూర్తి తెలిపారు. శనివారం జిల్లా కేంద్రంలోని బీఎస్‌ఏ గ్రౌండ్‌లో నిర్వహించిన ఉమ్మడి జిల్లాల సబ్‌జూనియర్ బాల్‌బాడ్మింటన్ పోటీలలో ఉత్తమ ప్రతిభకనబర్చిన విద్యార్థులు నందిని, గాయత్రి, నౌషిన్, కన్నయ్య, సాయికుమార్, రుషికేష్ విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. ఈ నెల 12వ తేది నుండి 14వ తేది వరకు జనగామ జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో విద్యార్థులు పాల్గొంటారని ఆయన అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాశాఖ అధికారి అంజనేయులు విద్యార్థులను అభినందించారు. జిల్లాస్థాయి నుంచి రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయూ మండల ప్రధాన కార్యదర్శి కిషోర్ కుమార్, తపస్ మండల అధ్యక్షుడు అరుణ్, ఉపాధ్యా యులు గంగాధర్,నరేందర్,శ్రీనివాస్,రాజశేఖర్,భాగ్య పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం


ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానిస్తున్న దృశ్యం

ఆలూర్/కమ్మర్‌పల్లి/నందిపేట,సెప్టెంబరు, 6(ఆంధ్రజ్యోతి): ఆలూర్ మండల కేంద్రంలోని ఎంఈవో నరేందర్ ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్ర మం జరిగింది. ఇందులో 15 మంది ఉత్తమ ఉపాధ్యా యు లుగా ఎంపిక కావడం జరిగిందని తెలిపారు.ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీడీవో గంగాధర్ హజరై ఉపాధ్యాయులను అభినందిం చారు.

కమ్మర్‌పల్లి మండల కేంద్రం లోని మినీ జూబ్లీకాలనీలో నివాసముంటున్న ఉపాధ్యాయడు గుండోజి రవీందర్‌ను ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించు కొని కాలని వాసులు శాలుకప్పి జ్ఞాపికను అందజేసి ఘనంగ సన్మానించారు.ఈకార్యక్రమంలో కాలనీవాసులు బద్రి(బద్దంరాజశేఖర్) పెంటకిషన్, సురంగి చంద్రశేఖర్, బాలకృష్ణ, దరి, బాల రాజు, శ్రీనివాస్, పాష, సుంకరి మురళి, శ్రీనివాస్, రాజన్న, కాలనికి చెందిన మహిళలు పాల్గొన్నారు.

నందిపేట మండల కేంద్రంలోని లయన్స్ క్లబ్ భవనంలో శనివారం ఉపాధ్యాయుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయులను సభ్యులు సన్మా నించారు. ఉత్తమ ఉపాధ్యాయులుగా అవదూత గంగాధర్ (ప్రధానోపాధ్యా యులు, కంఠం), కె రాణి (ఎస్ఏ, చింరాజ్‌పల్లి), ఆనంద్ కుమార్ (ఎస్ఏ, కంఠం), శ్రీనివాస్ (పీఈటీ, వెల్మల్), అబ్దుల్ షేక్ (ఎస్‌జీటీ, వెల్మల్), పి చిన్నారెడ్డి (ఎస్‌జీటీ, మల్లారం) లను ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు గంగుల చిన్నయ్య, కార్యదర్శి లోకం నర్సయ్య, కోశాధికారి పిస్క నారాయణ, జోన్ చైర్మెన్ దారం భూమ న్న, జిల్లా చైర్మెన్ వి సురేష్, సభ్యులు కిరణ్, జనార్ధన్, అవదూత నర్సయ్య, మహిపాల్, మెడికల్ గంగాధర్ తదితరులు ఉన్నారు.

ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇంటిని నిర్మించుకోవాలి

ఏర్గట్ల, సెప్టెంబరు 6 (ఆంధ్రజ్యోతి): ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో లబ్ధిదా రులు ప్రభుత్వ కొలతల ప్రకారం ఇంటి నిర్మాణం చేసుకోవాలని కాంగ్రెస్ నాయకులు అధికారులు తెలిపారు. శనివారం మండలంలోని తాళ్లరాంపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాకి మార్కింగ్ వేసి పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సోమ దేవరెడ్డి, బాల్కొండ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆడెం గంగా ప్రసాద్, బెజ్జారపు భాను, కార్యదర్శి బోజన్న, జీపి సిబ్బంది పాల్గొన్నారు.


కోలాటం ఆడుతున్న బోధన్ ఎమ్మెల్యే


యంచ నిమజ్జన ఏర్పాట్లను పరిశీలిస్తున్న అడిషనల్ కలెక్టర్


యంచలో..

వెళ్లి రావయ్యా.. గణపయ్య

బోధన్/నవీపేట/బోధన్/సాలూర/కోటగిరి/రుద్రూరు పట్టణంలోని ఏకచక్రేశ్వర శివాలయంలో సార్వజనిక్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గణేష్ నిమజ్జన శోభాయాత్రను వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, సార్వజనిక్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు, శివాలయం కమిటీ చైర్మన్ హరికాంత్ చారి ప్రత్యేక పూజలు నిర్వహించి శోభాయాత్రను ప్రారంభించారు. డప్పుచప్పుళ్ల మధ్య ప్రారంభమైన శోభాయాత్ర ప్రశాంతంగా కొనసాగింది. శోభాయాత్ర పోస్టాఫీస్ వద్దకు చేరుకోగానే ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి శోభాయాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సాలూర మండల కేంద్రంలో గణేష్ నిమజ్జన శోభాయాత్రలో పాల్గొన్నారు. అక్కడ మహిళలు, చిన్నారులతో కలిసి కోలాటం ఆడి సందడి చేశారు. దీంతో గ్రామస్థులు, మహిళలు సంతోషం వ్యక్తం చేశారు.

● ప్రజలు సుభిక్షంగా ఉండాలి

విఘ్నేశ్వరుడి ఆశీర్వదంతో రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అన్నారు. వినాయక నిమజ్జన ఉత్సవాలలో శనివారం ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బోధన్ ఏసీపీ శ్రీనివాస్, టీపీసీసీ డెలిగేట్ గంగాశంకర్, ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, మాజీ కౌన్సిలర్ శరత్ రెడ్డి, తహసీల్దార్ విఠల్, శశిభూషణ్, మున్సిపల్ కమిషనర్ జాదవ్ కృష్ణ, ఏఈ శ్రీనివాస్, ట్రాన్స్‌కో డీఈ ముక్తార్ హైమద్, నాయిని కృష్ణ, సంబంధితశాఖ అధికారులు పాల్గొన్నారు.

● బోధన్ డివిజన్‌లో 11 రోజుల పాటు వాడ వాడలా ఆధ్యాత్మిక సందడి చేసిన మహా గణపతి భక్తకోటి నుంచి సెలవు తీసుకున్నాడు. విగ్రహాల నిమజ్జనోత్సవం సందడి శనివారం అర్ధరాత్రి వరకు కొనసాగి అడంబరంగా ముగిసింది.నిమజ్జన వేడుకలలో ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి పాల్గొని మహిళలతో కోలాటం ఆడి సందడి చేశారు. దీంతో మహిళమణులంత సంతోషం వ్యక్తం చేశారు.నవీపేట మండలంలోని యంచ గోదావరిలో వినాయక విగ్రహాల నిమజ్జనం శనివారం ప్రశాంతంగా కొనసాగింది. మండలంలోని వివిధ గ్రామాలతో పాటు జిల్లాలోని పలు ప్రాంతాలకు చెందిన వినాయక విగ్రహాలను యంచ గోదావరిలో నిమజ్జనం చేయడానికి ప్రత్యేక వాహనాలలో తరలించారు. గోదావరి బ్రిడ్జిపై వినాయక విగ్రహాలను నిమజ్జనం చేయడానికి భారీ క్రేన్‌లను అందుబాటులో ఉంచారు. ముందు జాగ్రత్త చర్యగా 50మంది గజ ఈతగాళ్లను సిద్ధంగా ఉంచారు. వివిధ శాఖలకు చెందిన అధికారులు తమకు కేటాయించిన విధులలో చేరారు. ఈ సందర్భంగా పోలీసు శాఖ ప్రత్యేక బందోబస్తును ఏర్పాటు చేసింది. వినాయక నిమజ్జనం ఆదివారం మధ్యాహ్నం వరకు కొనసాగే అవకాశాలు ఉన్నాయని అధికారులు పేర్కొన్నారు. శనివారం సాయంత్రం వరకు సుమారు 200 వినాయక విగ్రహాలు గోదావరిలో నిమజ్జనం చేశారు. శనివారం యంచ గోదావరి వద్ద జరిగిన గణేష్ నిమజ్జనాన్ని అడిషనల్ కలెక్టర్ కిరణ్ కుమార్ పరిశీలించారు. బోధన్ పట్టణంలోని పసుపు వాగులో గణేష్ మండపాల నిర్వాహకులు తీసుకొచ్చిన గణనాథులను క్రేన్‌ల సహకారంతో వివిధ శాఖల అధికారులు వినాయకులను పసుపు వాగులో నిమజ్జనం చేశారు.పిల్లలకు, మహిళలకు జాగ్రత్తలు, హెచ్చరికలు చేస్తూ గజ ఈతగాళ్లను అందుబాటులో పెట్టారు. పసుపు వాగు వద్ద భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. అలాగే పట్టణంలోని జూనియర్ కళాశాల మైదానంలో గల గణేష్ బావి వద్ద వినాయకులను నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు. కోటగిరి, పోతంగల్ మండలాల్లో గణేష్ నిమజ్జన శోభాయాత్ర కన్నుల పండువగా సాగింది. పోతంగల్ మండల కేంద్రంలోని బీసీ కాలనీలో చివరి రోజు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. శోభాయాత్ర సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.రుద్రూర్‌లోని శ్రీ సిద్ధి సార్వజనిక్ గణేష్ మండలి ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన గణనాథుడికి శనివారం కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శేఖర్,రుద్రూర్ మండల అధ్యక్షులు అరుణ్,మోస్రా మండల అధ్యక్షుడులక్ష్మణ్, పోతంగల్ మండల అధ్యక్షుడు శంకర్, మాజీ ఎంపీటీసీ దశగౌడ్, కార్తీక్, కర్కేఅశోక్ తదితరులు పాల్గొన్నారు.

మండలంలో ఘనంగా గణేష్ శోభాయాత్ర

ఎడపల్లి/ఆర్మూర్/రుద్రూరు/డొంకేశ్వర్/రెంజల్ పెర్కిట్/జక్రాన్‌పల్లి/రెంజల్, సెప్టెంబర్6: ఎడపల్లి మండలంలో శనివారం గణనాథుడి శోభాయాత్ర కన్నుల పండుగగా సాగింది. మండల కేంద్రంతోపాటు కుర్నాపల్లి, ఠానాకలాన్, మంగల్‌పాడ్, ధర్మారం, అంబం, బ్రాహ్మణ్‌పల్లి గ్రామాలలోని గణేష్ మండపాల నుండి గణనాథుడి శోభాయాత్ర కన్నుల పండుగగా కొనసాగింది.శోభాయాత్రలో మహిళలు,యువకుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.అనంతరం గణనాథుడిని స్థానిక చెరువులలో నిమజ్జనం చేశారు. శోభయాత్రలో ఎలాంటి అపశ్రుతులు చోటు చేసుకోకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు. ఆర్మూర్ మండలంలోని వివిధ గ్రామాలలో గణనాథుల నిమజ్జనం ఘనంగా నిర్వహించారు. వివిధ గణేష్ మండళ్లవారు తమ వాహనాలను అలంకరించుకుని విగ్రహాలను ఊరేగింపుగా తీసు కువెళ్లారు. శోభాయాత్రలో యువకులు, చిన్నారుల నృత్యాలు, భజన గీతాలు ఆలపిస్తు మేళతాళాలతో శోభయాత్రను నిర్వహించి గణనాథులను చెరువు లో నిమజ్జనం చేశారు. రుద్రూర్ మండల కేంద్రంలో సార్వజనిక్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో 75వ వజ్రోత్సవాలను శనివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. గత 75ఏళ్లుగా ఉత్సవాలు ఘనంగా కొనసాగుతుండగా ఈ ఏడాది మరింత ప్రత్యేకంగా నిర్వహించారు. విఠలేశ్వర మందిరం నుండి శోభాయాత్ర ప్రారంభమైంది. బస్టాండ్ ప్రాంగణంలో గణనాథుడి శోభాయాత్ర కొనసాగింది. నాసిక్ కళాకారుల బ్యాండ్ మేళా అందరిని ఆకట్టుకున్నాయి. మహిళలు ఇందులో పాల్గొనడం ఆకర్షణీయంగా నిలిచింది. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాతో పాటు మహరాష్ట్ర, కర్నాటక, బీర్కూర్, బాన్సువాడ, బోధన్, చందూర్, కోటగిరి, పోతంగల్ ఆయా గ్రామాల భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి వేడుకలలో పాల్గొన్నారు. వేలాది మంది భక్తజనం రావడంతో రుద్రూర్‌లో భక్తులతో కిక్కిరిసిపోయింది. ఈ కార్యక్రమంలో సార్వజనిక్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు వీరేశం, ప్రధాన కార్యదర్శి సాయిలు, గ్రామ పెద్దలు బచ్చు రాము, మాజీ సర్పంచ్ ఇందూరి చంద్రశేఖర్, పత్తిరాము, పత్తి లక్ష్మణ్, సంజీవ్ రెడ్డి, అక్కపల్లి నాగేందర్, మాజీ ఉప సర్పంచ్ నర్సయ్య, క్లిక్ శంకర్, కోడే శంకర్, బచ్చు శ్రావణ్, రఘు సెట్, ధన్‌పాల్ నవీన్, ఉమా మహేశ్వర్, రవి, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు. డొంకేశ్వర్‌లో పదకొండు రోజులు విశేష పూజలు అందుకున్న క్రసత్య గణ నాధుడికి డొంకేశ్వర్ మండల కేంద్రంలో శనివారం నిమజ్జనోత్సవం వేడుకలను కన్నుల పండుగగా నిర్వహించారు.ముందుగా సర్వ సమాజ్ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి శోభాయాత్రను ప్రారంభించారు. డొంకేశ్వర్‌లో చివరి రోజు కావడంతో క్రర గణపతి దర్శించుకునేందుకు మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల నుంచి భక్తులు భారీ సంఖ్యలో తరలిరావడంతో డొంకేశ్వర్ జనసంద్రంగా మారింది.క్రర వినాయకుని లడ్డు గ్రామానికి చెందిన గంగారెడ్డి లక్కీ డ్రా ద్వారా సొంతం చేసుకున్నారు. గ్రామ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం నిర్వహించారు. గ్రామ శివారులోని గంగా వద్దకు తీసుకెళ్లి గంగా నీళ్ల చల్లి ప్రత్యేకంగా తయారు చేసిన బీరువాలో క్రర వినాయకుని భద్రపరిచారు.నందిపేట మండల కేంద్రంలోని పాతూర్, సుభాష్ గల్లీ హనుమాన్ గల్లీ, రాజానగర్, రాం నగర్, నవ భారత్, ప్రియ భారత్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విఘ్నే శ్వరలు ప్రత్యేక అలంకరణతో దర్శనమిచ్చాయి. కొన్ని విగ్రహాల ముందు భక్తులు వినాయకుడికి అత్యంత ప్రియ మైన నాట్య ప్రదర్శనలు చేశారు. పాతూర్ నుంచి కుమ్మర్ గల్లీ, మసీద్, మెయిన్ రోడ్డు మీదుగా పాత గ్రామం వినాయకుల శోభ యాత్ర నందికేశ్వర ఆలయం వరకు సాగింది. ఆర్మూర్ పట్టణంలోని గూడ్ల చెరువు వద్ద భక్తుల భజనలు, సందడితో నిమజ్జనం కోలాహలం సంతరించుకుంది. గణపతుల నిమజ్జనం ప్రశాంతంగా కొనసాగేలా సీఐ సత్యనారాయణ, మున్సిపల్ కమీషనర్ రాజు, తహసీల్దార్ సత్యనారా యణ వివిధ శాఖల అధికారులు నిమజ్జనం ప్రశాం తంగా జరిగేలా పర్యవేక్షించారు. జక్రాన్‌పల్లి మండలంలోని అన్ని గ్రామాలలో శనివారం వినాయకుల నిమజ్జనం జరిగింది.గణేష్‌లను నిమజ్జనం చేసే చెరువుల వద్ద పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్య ంలో ఏర్పాట్లు చేశారు. గ్రామాలలో గణేష్ శోభయా త్రను, నిమజ్జన ఉత్సవాలను ఎస్సై ఎండి మాలిక్ రహ్మాన్, పోలీసులు బందోబస్తు నిర్వహించారు. రెంజల్ మండలకేంద్రంతో పాటు వీరన్నగుట్ట, తాడ్ బిలోలి గ్రామాలలో శనివారం గణేష్ నిమజ్జన శోభాయాత్ర ప్రశాంతంగా సాగింది.ఎస్సై చంద్రమోహన్ ముందస్తుగా బందోబస్తు ఏర్పాటు చేశారు. గణేష్ శోభాయాత్ర ప్రశాంతంగా సాగింది.


నందిపేటలో పెద్ద భారీ గణపతి


రుద్రూర్‌లో సార్వజనిక్..


రుద్రూర్‌లో శోభయాత్రలో పాల్గొన్న భక్తులు

కోనాపూర్‌లో వినాయకుడివద్ద సహస్ర కుంకుమార్చన


కోనాపూర్‌లో కుంకుమార్చనలో పాల్గొన్న మహిళలు

కమ్మర్‌పల్లి,సెప్టెంబరు6:(ఆంధ్రజ్యోతి)మండలంలోని కోనాపూర్‌లో శివసేనయూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద శనివారం సహస్రకుంకుమార్చన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ కానికి చెందిన మహిళలు మంగళహారతులతో పెద్దసంఖ్యలో హాజరవ్వగా అర్చకులు ఉసిరి రవి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం సాయంత్రం వినాయకుడిని మేళతాళాలు మంగళయిద్యాల నడుమ భక్తి పాటలు పాడుతూ..సమీపచెరువులో నిమజ్జనానికి తరలించారు. ఈకార్యక్రమంలో గ్రామ మాజజీ సర్పంచ్ చివేరి లక్ష్మీనారాయణ, వినాయక మండప నిర్వహకులు హెల్డి వంశి, చిలివేరి వివేక్, వినయ్, వర్ధన్, కార్తిక్, సామ శేఖర్ రెడ్డితదితర గ్రామస్తులు, మహిళలు పాల్గొన్నారు.

ఇసుక మేటల తొలగింపు


బడా భీమ్‌గల్‌లో పరిశీలిస్తున్న అధికారులు

భీమ్‌గల్‌రూరల్,సెప్టెంబరు, 6(ఆంధ్రజ్యోతి): భారీ వర్షాల కారణంగా వరద తాకిడిఇక వ్యవసాయ పొలాల్లోకి వచ్చిన ఇసుక మేటలను ఉపాధిహామి పథకం కింద కూలీలతో తొలగించడం జరుగుతుందని ఎంపీడీవో గంగుల సంతోష్ కుమార్ తెలిపారు.మండలంలోని బడాభీ మ్‌గల్, పెద్దమ్మకాడి తండా, సికింద్రాపూర్, గోనుగొప్పుల, బెజ్జోరా, ముచ్కూర్ గ్రామాల్లో ఎంపీడీవో శనివారం వ్యవసాయ పొలాలను పరిశీలించారు. ఆయన వెంట ఈజీఎస్ ఏపీఓ నర్సయ్య, వ్యవసాయ అధికారిణిలావణ్య, ఎంపీవోజావిద్,అలీ ఉన్నారు.

సన్నబియ్యం పంపిణీ

ఏర్గట్ల, సెప్టెంబరు 6 (ఆంధ్రజ్యోతి): మండలంలోని బట్టాపూర్‌లో శనివారం కొత్తగా రేషన్ కార్డు వచ్చిన లబ్ధిదారులకు రేషన్ సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్నికాంగ్రెస్ నాయకులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గోల్కొండ మల్లేష్, బూక్య నందు లబ్ధిదారులు పాల్గొన్నారు.

గ్రామాల్లో గణనాథుల నిమజ్జనం

వేల్పూర్,సెప్టెంబరు, 6(ఆంధ్రజ్యోతి): వేల్పూర్ మండలంలోని పలుగ్రామాలలోని గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని మండపాల నిర్వహకులు శనివారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం గణేష్ మండపాల వద్ద భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలు గ్రామాలలో వినాయకుని చేతిలో 11 రోజుల పాటు ప్రత్యేక పూజలందుకున్న లడ్డు వేలం పాట నిర్వహించారు. అందులో భాగంగా పడిగెల గ్రామంలో క్రేజీ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుని చేతులోని లడ్డును నిర్వహించిన వేలం పాటలో వేల్పూర్ మార్కెట్ కమిటి మాజీ చైర్మన్, కాంగ్రెస్ నాయకుడు కొట్టాల చిన్నరెడ్డి రూ.21వేలకు వేలం పాటం ద్వారా లడ్డును దక్కించుకున్నారు. సాయంత్రం అందంగా అలంకరించిన ట్రాక్టర్లలో వినాయకును శోభయాత్ర ద్వారా ఆయ చెరువులలో నిమజ్జనం చేశారు.

పదినెలల పాప కైవసం చేసుకున్న గణపతి లడ్డు

ముప్కాల్/ఎడపల్లి/నందిపేట,సెప్టెంబరు, 6 (ఆంధ్రజ్యోతి): బా ల్కొండ మండల కేంద్రంలోని నెహ్రూనగర్ గణేష్ మండలివద్ద 9రోజులు పూజలందుకున్న గణపతి లడ్డు పదినెలల పాప కైవసం చేసుకుం ది. గణ పతి మండపం వారు లడ్డు కొరకు కూపన్‌లను ద్వారా డ్రా తీయగా పది నెలల పాప కైవసం చేసుకోగా ఆమెకు లడ్డును గణేష్ మండపం వారు అందించారు.

మట్టిప్రమిదలతో దీపారాధన

కమ్మర్‌పల్లి,సెప్టెంబరు6:(ఆంధ్రజ్యోతి) కమ్మర్‌పల్లి మండలకేంద్రానికి శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి ఆలయంలో మండల ఆర్యవైశ్య సంఘం వినాయకుడికి శనివారం 21రకాల నైవేద్యాలను సమర్పించుకున్నారు. ఈ సందర్భంగా వినాయక మండపంవద్ద మట్టి ప్రమిదలతో దీపారాధన చేశారు.ఈ కార్యక్రమంలో మండలం లోని ఆర్యవైశ్య సంఘం సభ్యులు మిర్యాల నాగభూషణం, దొంతుల రమణయ్య, కటకం భాస్కర్, ఆమెడ నరేందర్, జొన్నల భూషన్, ఆమెటిశంకర్, నీలి వేనుగోపాల్ ఉత్తూర్ రాజేందర్, భూపతి, చిటికేశి రఘు, పాల్గొన్నారు.

హనుమాన్ ఆలయంలో అన్నప్రసాదం

ఏర్గట్ల, సెప్టెంబరు 6 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని శివపంచా యతన హనుమాన్ ఆలయం వద్ద శనివారం అన్నప్రసాదంకార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతీ నెలమొదటి శనివారందాతల సహకారంతో అన్నప్ర సాద కార్యక్రమం నిర్వహిస్తామని సంఘ సభ్యులు తెలిపారు.

మోదీ చిత్ర పటానికి క్షీరాభిషేకం

మోర్తాడ్,సెప్టెంబరు, 6 (ఆంధ్రజ్యోతి):మండల కేంద్రంలోని జాతీయ ర హదారిపై శనివారం బీ జేపీ మండల పార్టీ ఆధ్వర్యంలో ప్రధాన మోదీ చి త్ర పటానికి క్షీరాభిషేకం చేశారు. రాష్ట్ర జిల్లా పార్టీ ల పిలుపు మేరకు నరేంద్ర మోదీ చిత్ర పటానికి క్షీరాభిషేకం చేశారు. తగ్గింపు వల్ల పేద మధ్య తరగతి వారికి ఎంతో మే లు జరుగుతుందన్నారు. ఈ కార్య క్రమంలో జిల్లా బీజేపీకార్యదర్శి సంఘం అనిల్, అలిషెటి శ్రీకాంత్, కుప్పాల నరేష్, సంతోష్, మోహన్,నర్సయ్య, చిన్నా రెడ్డి,పోరంప్రకాష్, సంప త్,ప్రవీణ్,సాగర్, తది తరులు పాల్గొన్నారు.

చీర కట్టిన చేను


చేనుకు చీర కట్టిన రైతులు

వేల్పూర్, సెప్టెంబరు, 6(ఆంధ్రజ్యోతి): అడవి పందుల బెడద నుంచి మొక్కజొన్న పంటను రక్షించడానికి రైతులు నానా తంటాలు పడుతున్నారు. పాత చీరలను పంట చుట్టు కంచెగా కట్టి రక్షించుకుంటున్నారు. మొక్క జొన్న కంకులు పెరుగుతున్న సమయంలో పంటపై అడవి పం దుల దాడి చేసే అవకాశాలు ఉంటాయి. దీంతో పంటలు రక్షించు కోవడానికి రైతులు చర్య లు తీసుకుంటున్నారు.

సందడిగా 'ఆంధ్రజ్యోతి' గణపతి నిమజ్జనం



ధర్మారం(బి)లో ఉన్న ఆంధ్రజ్యోతి దినపత్రిక ఎడిషన్ కార్యాలయంలో నవరాత్రులు పూజలందుకున్న గణపతి నిమజ్జనం శనివారం సందడిగా నిర్వహించారు. కార్యాలయ సమీపంలోని బర్దీపూర్ చెరువులో గణేష్ విగ్రహాన్ని గంగ ఒడికి చేర్చారు. ఈ కార్యక్రమంలో 'ఆంధ్రజ్యోతి' నిజామాబాద్ యూనిట్ బ్రాంచ్ మేనేజర్ నల్లా తిరుపతి రెడ్డి, ఎడిషన్ ఇన్‌చార్జ్ కసుపు వెంకటరమణ, సర్క్యులేషన్ మేనేజర్ మార్క భాస్కర్, అడ్వర్‌టైజ్‌మెంట్‌మేనేజర్ పడిగల రాజేశ్వర్, ప్రొడక్షన్ ఇన్‌చార్జ్ ఒజ్జె రవి, టెక్నికల్ ఇన్‌చార్జ్ సందినేని నరేష్, ఎడిటోరియల్ సభ్యులు, ఇతర విభాగాల సిబ్బంది పాల్గొన్నారు. - డిచ్‌పల్లి

హిందువుల పండుగలు అంటేనే ఎంతో విశిష్టత


డొంకేశ్వర్‌లో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే రాకేష్‌రెడ్డి

డొంకేశ్వర్, సెప్టెంబరు 6 (ఆంధ్రజ్యోతి): హిందువుల పండుగలు అంటేనే ఎంతో విశిష్టత కలిగిన పండుగలు అన్నారు. డొంకేశ్వర్ మండల కేంద్రంలోని సత్య గణపతిని ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి తన సతీమణితో దర్శించుకున్నారు. నియోజకవర్గంలో 8 ఏళ్ల క్రితం ఈ సత్య గణపతిని ప్రతిష్టాపన చేసిన డొంకేశ్వర్ గ్రామస్తులు ఎంతో పుణ్యాత్ములు అని ఎమ్మెల్యే అన్నారు. డొంకేశ్వర్ గ్రామంతో విడదీయని బంధం అని ప్రతి ఒక్కరు ఇంటి సభ్యులుగా ఆదరించారు.నాకుమార్తె ఎన్నికల సమయంలో ముడుపు కట్టి మొక్కుచెల్లించిందని ఈసందర్భంగా గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు పోతుగంటి సురేందర్, కళ్యాం సంతోష్ రెడ్డి, మరం పల్లి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల క్రీడోత్సవాలకు ఎమ్మెల్యేకు ఆహ్వానం

ఆర్మూర్, సెప్టెంబరు 6(ఆంధ్రజ్యోతి):ఈనెల 10వ తేదీనుంచి ఆర్మూర్‌లో నిర్వహిస్తున్న ఆర్మూర్అర్బన్ టోర్నమెంట్‌ను, 15వ తేదీ నుంచి నిర్వహించనున్న మండల అంతర్ పాఠశాలల టోర్న మెంట్ ప్రారంభోత్సవానికి రావాలని కోరుతూ ఎమ్మెల్యేరాకేష్‌రెడ్డికి శనివారం ఎంఈవో రాజ్‌గంగారాం, ప్రధానోపా ధ్యాయులు ఆహ్వా నాన్ని అందజేశారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో కన్వీ నర్సు చేతన కుమారి, లక్ష్మీనర్సయ్య, ఆర్గనైజింగ్ కార్యదర్శులు మల్లే ష్‌గౌడ్, మైలారం గంగా ధర్, పీఆర్టీయూ సంఘ బాధ్యులు సంగెం అశోక్, తౌడు సంతోష్ ఉన్నారు.

బాల్కొండలో టీబీ ముక్త్ భారత్

ముప్కాల్, సెప్టెంబరు, 6(ఆంధ్రజ్యోతి): బాల్కొండ మండల కేంద్రంలోని గ్రామ పంచాయితీ వద్ద ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో టిబి ముక్త్ భారత్ కార్య క్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీబీ సూపర్ వైజర్ సంతోష్ కుమార్, పీహెచ్‌సీ హెల్త్ సూపర్ వైజర్ మేరి, ఏఎన్ఎంలు, ఆశవర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

బీజేపీ నాయకుడి కుటుంబానికి పరామర్శ

ఆర్మూర్ ,సెప్టెంబరు,6(ఆంధ్రజ్యోతి):ఆర్మూర్ మండలం ఇస్సాపల్లిలో శనివారం బీజేపీ నాయకులు బండి శ్రీహరి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే రాకేష్‌రెడ్డి పరామర్శించారు.ఇటీవల బండి శ్రీహరి ఆకస్మాత్తుగా గుండెపోటుతో మృతిచెందాడు.వారి కుటుంబసభ్యులను ఎమ్మెల్యే పరామర్శించి ఓదార్చారు.ఎమ్మెల్యే వెంట బీజేపీ సీనియర్ నాయకులు కలిగోటగంగాధర్, నూతుల శ్రీనివా స్ రెడ్డి, దార్ల చిన్నముత్తెన్న,జగదీష్,విష్ణు, కౌడబోజన్న ఉన్నారు.

ఎంపీటీసీ ఎన్నికల ఓటర్ జాబిత ప్రదర్శన


ఓటర్ల జాబితాను ప్రదర్శిస్తున్న ఎంపీడీవో

ఆర్మూర్,సెప్టెంబరు, 6 (ఆంధ్రజ్యోతి):ఎంపీ టీసీ, జడ్పీటీసీ ఎన్నికల ఓటర్ జాబితాన శనివారం ఆర్మూర్ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో శివాజీ ప్రదర్శనకు ఉంచారు.ఆర్మూర్ మండలంలో జడ్పీటీసీ స్థానంతో పాటు 11 ఎంపీటీసీ స్థానాలు ఉన్నాయి. మండలంలోని వివిధ గ్రామాలలో మొత్తం ఓటర్ల సంఖ్య 30816 కాగా ఇందులో పురుష ఓటర్లు 14161, మహిళ ఓటర్లు 16654 కాగా ఇతరులు ఒకరు ఉన్నట్లు ఎంపీడీవో శివాజీ తెలిపారు. ప్రజల సౌకర్యార్థం ఓటర్ల జాబితాను మండల పరిషత్ కార్యాలయంలో నోటీస్ బోర్డుపై ప్రదర్శించినట్లు ఆయన తెలిపారు.

డ్రాఫ్టు ఓటర్ లిస్టు ప్రచురణ

జక్రాన్‌పల్లి, సెప్టెంబరు, 6(ఆంధ్రజ్యోతి): జిల్లా ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు శనివారం జక్రాన్‌పల్లి మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీటీసీ సెగ్మెంటు వారిగా డ్రాఫ్టుఓటర్ లిస్టు, డ్రాఫ్టు పోలింగ్‌స్టేషన్‌లలిస్టునుప్రచురించడంజరిగిందని ఎంపీడీవో తెలిపారు.

ఓటరు జాబితాలో అభ్యంతరాలు ఉంటే సరి చేసుకోవాలి

ఏర్గట్ల,సెప్టెంబరు 6(ఆంధ్రజ్యోతి):ఓటరుజాబితాలో అభ్యంతరాలు ఉంటే సరిచేసుకోవాలని ఎంపీడీవో వెంకటేశ్వర్లు తెలిపారు. శనివారం మండల ప్రజాపరిషత్ కార్యాయంలో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఓటర్ల జాబితాను అందుబాటులో ఉంచారు.ఏదైనా మార్పులు ఉంటే ఈ నెల 8 లోగా సవ రణ చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శులుపాల్గొన్నారు.

ఎంపీటీసీ ఓటరు లిస్టు ప్రదర్శన

ఎడపల్లి, సెప్టెంబరు 6 (ఆంధ్రజ్యోతి): రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా ఎంపీటీసీ వారిగా ఓటరు లిస్టును శనివారం ఎడపల్లి పంచాయితీ కార్యదర్శి నాగరాజు పంచాయితీ కార్యాలయంలో ప్రదర్శించారు.


జాతీయ స్థాయి ఒలంపియార్డ్‌లో విద్యార్థుల ప్రతిభ

ఆర్మూర్ ,సెప్టెంబరు,6(ఆంధ్రజ్యోతి):ఆర్మూర్‌లోని శ్రీభాషిత పాఠశాల విద్యార్థినిలు జాతీయ స్థాయి ఒలంపియాడ్ పోటీలలో ఉత్తమ ప్రతిభను కనబర్చినట్లు కరస్పాండెంట్ పోలపల్లి సుందర్ తెలిపారు. న్యూఢిల్లీలోని సైన్స్ ఒలింపియాడ్ ఫౌండేషన్ (ఎస్ఓఎఫ్) ఆధ్వర్యంలో ప్రతీసంవత్సరం నిర్వహిస్తున్న జాతీయస్థాయి ఒలంపీయాడ్‌పోటీలలో శ్రీభాషిత పాఠశాల విద్యార్థులు ఉత్తమప్రతి భను ప్రదర్శించి సర్టిఫికెట్‌లు సాధించారన్నారు.

నందిపేటలో స్వయం పరిపాలన దినోత్సవం

నందిపేట,సెప్టెంబరు 6(ఆంధ్రజ్యోతి):మండల కేంద్రంలోని ఉజ్వల హైస్కూల్‌లో శనివారం గురుపూజోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయుల వేశాధారణ లో పాఠశాల నిర్వహణ, తరగతుల్లో బోధన చేశారు. ముందుగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

నిజాంసాగర్‌కు కొనసాగుతున్న వరద


ప్రధాన కాలువలో కొనసాగుతున్న నీటి విడుదల

- మూడు వరద గేట్ల ద్వారా మంజీరాకు 16.365 క్యూసెక్కుల వరద నీరు విడుదల
- ప్రధాన కాలువ వెంట 1500 క్యూసెక్కుల నీరు పంటలకు విడుదల

నిజాంసాగర్, సెప్టెంబరు 6 (ఆంధ్రజ్యోతి): నిజాంసాగర్ ప్రాజెక్టులోనికి ఎగువ నుంచి 19,204 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతూనే ఉంది. దీంతో నీటి పారుదల శాఖ అధికారులు వీఆర్ నెంబర్ ఐదును ఎత్తి మంజీరాకు 16.365 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. నాటికి నిజాంసాగర్ ప్రాజెక్టు 17.802 టీఎంసీలకు గాను 17.441 టీఎంసీల నీటి సామర్థ్యం ఉంది. ప్రధాన ఆయకట్టుకు సాగు గేట్ల ద్వారా 1500 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. ఆగస్టు 18వ తేదీ నుంచి నిజాంసాగర్ ప్రాజెక్టు వరద గేట్లను ఎత్తుతూ వరద నీటిని దిగువకు విడుదల చేస్తూనే ఉన్నారు. నిజాంసాగర్ ప్రాజెక్టు నిండుకుండలా ఉండటంతో సందర్శకులను కనువిందు చేస్తుంది.


వీఆర్ నెంబర్-5లోని మూడు గేట్ల ద్వారా వరద నీరు విడుదలవుతున్న దృశ్యం


ఓటర్ల జాబితా సవరణపై సమీక్ష నిర్వహిస్తున్న సబ్‌కలెక్టర్

ఓటర్ల జాబితా సవరణపై సబ్‌కలెక్టర్ కిరణ్మయి

బాన్సువాడ టౌన్, సెప్టెంబరు 6 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని సబ్‌కలెక్టర్ కార్యాలయంలో శనివారం సబ్‌కలెక్టర్ కిరణ్మయి ఓటర్ల జాబితా సవరణపై సమావేశం నిర్వహించారు. కొత్త ఓటర్ల నమోదు, తొలగింపు , మార్పులు వంటి అంశాలపై నాయకులతో ఆమె చర్చించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ, సీపీఎం, సీపీఐ ఎంఐఎం పార్టీల నాయకులు తదితరులున్నారు.

పోలింగ్ కేంద్రాల డ్రాఫ్ట్ లిస్ట్ విడుదల


డోంగ్లి పోలింగ్ కేంద్రాల డ్రాఫ్ట్ లిస్టు విడుదల చేసిన అధికారులు

మద్నూర్, సెప్టెంబరు 6 (ఆంధ్రజ్యోతి) : రాబోయే స్థానిక ఎన్నికలను పురస్కరించుకొని ఎంపీటీసీ జెడ్పీటీసీ స్థానాలకు సంబంధించిన పోలింగ్ కేంద్రాల వివరాల డ్రాఫ్ట్ లిస్టును డోంగ్లి ఇన్‌చార్జి ఎంపీడీవో వెంకట నరసయ్య విడుదల చేశారు. శనివారం డోంగ్లి ఎంపీడీవో కార్యాలయంలో మండలానికి సంబంధించిన ఎంపీడీ స్థానాలు, పోలింగ్ కేంద్రాల వివరాల జాబితాను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో 26 పోలింగ్ కేంద్రాలు ఉన్నట్లు వెల్లడించారు. ఆయా పోలింగ్ కేంద్రాల వివరాలతో జాబితాను విడుదల చేశామని తెలిపారు.

మహిళా సంఘాల అడిట్ నిర్వహణ


గ్రామ సంఘాల అడిట్ నిర్వహిస్తున్న అధికారులు

సదాశివనగర్, సెప్టెంబరు 6 (ఆంధ్రజ్యోతి): ఇందిరా క్రాంతి పథకం గ్రామ సంఘాల అడిట్ శనివారం నుంచి నిర్వహించడం జరుగుతుందని ఏపీఎం ప్రసాద్ తెలిపారు. మండలంలోని అన్నిగ్రామాల్లోని గ్రామసంఘాల 2024-25 సంవత్సరం 2వ అర్ధ సంవత్సర పుస్తకాల ఇంటర్నల్ ఆడిట్ చేయడానికి సంగారెడ్డి, కామారెడ్డి నుంచి సీబీవో ఆడిటర్లు ఈ అడిట్‌ను కొనసాగిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి డీపీఎం ఫైనాన్స్ రాజయ్య, సీసీలు, వీవోఏలు, గ్రామసంఘాల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

చెక్‌డ్యాంలు మాకొద్దు


మోర్తాడ్‌లో సునీల్‌కుమార్‌కు వినతి పత్రం ఇస్తున్న మోతె, అక్లూర్ రైతులు మహిళలు

మోర్తాడ్, సెప్టెంబరు 6 (ఆంధ్రజ్యోతి): పెద్దవాగుపై నిర్మించిన చెక్‌డ్యాంలు మాకు వద్దని వాటి వల్ల ప్రతీ ఏడాది పంట నష్టం జరుగుతుందని చెక్‌డ్యాంలను నిర్మూలించి తమను ఆదుకోవాలని మోతె, అక్లూర్ గ్రామాలకు చెందిన రైతులు, మహిళా రైతులు బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జి ముత్యాల సునీల్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. మండల కేంద్రంలోని ప్రజా నిలయంలో శనివారం రెండు గ్రామాలకు చెందిన మహిళా రైతులు, రైతులు తరలివచ్చి తమ ఆవేదనను వ్యక్తం చేశారు. వర్షాకాలం వచ్చిందంటే తమ భూములు ఎక్కడ ముంపుకు గురై ఇసుక మేటతో కప్పబడుతాయోనని ఆందోళన చెందుతున్నామని వారన్నారు. వాగులు పొంగి పొర్లడంతో డిజైన్ లోపంతో నాసిరకంగా నిర్మించడం వల్ల తమ పంట పొలాలు ప్రతీ యేడు కోతకు గురవ్వడమే కాక తీవ్ర నష్టం కలుగుతుందని వారు విన్నవించారు. 2020 సంవత్సరం నుంచి ఇప్పటివరకు కప్పల వాగుపై నిర్మించిన చెక్‌డ్యాంల వల్ల తమ పంట పొలాలు, భూములు కోతకు గురై పంటలు నాశనం అయ్యాయని వారు ఆవేదనతో సునీల్ కుమార్ దృష్టికి తీసుకువచ్చారు. కప్పల వాగుపై నిర్మించిన చెక్‌డ్యాంలను తొలగించాలని వారు విజ్ఞప్తి చేశారు. రైతుల ఆవేధనకు స్పందించి రైతులు అధైర్య పడవద్దని ఈ విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి సీతక్క దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారం అయ్యేలా ప్రయత్నం చేస్తామని రైతులకు సునీల్‌కుమార్ హామీ ఇచ్చారు.

ప్రజలకు సేవ చేసే నాయకుడిని ఎన్నుకోండి

● జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు

నిజాంసాగర్/మహ్మద్‌నగర్ సెప్టెంబరు 6 (ఆంధ్రజ్యోతి): రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామ అభివృద్ధితో పాటు ప్రజలకు సేవ చేసే నాయకుని ఎన్నుకోవాలని జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు తెలిపారు. శనివారం నిజాంసాగర్ మండల కేంద్రంలోని వారంతపు మార్కెట్ ఆవరణలో ఉమ్మడి మండలాల షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి చెక్కుల ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వము అన్ని రంగాలలో సమన్వయంతో పథకాలను అందిస్తుందని ఆయన అన్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నష్టం జరిగిన రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం అందిస్తుందన్నారు. కొట్టుకుపోయిన రహదారులకు త్వరితగతిన చేయించి రాకపోకల పునరుద్ధరించనున్నట్లు, ప్రభుత్వం అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందించడంతో పాటు ఇల్లు లేని నిరుపేదలందరికీ అందరికీ ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తూనే ఉన్నామని అన్నారు. ఎన్నికలో ఇచ్చిన హామీలను అంచలంచెలుగా నెరవేస్తున్నామన్నారు. ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయంగా ప్రభుత్వం ముందుకు వెళుతుందన్నారు. నిజాంసాగర్, మహమ్మద్ నగర్ మండలాల పరిధిలో 33 లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి. చెక్కులను ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో పిట్లం మార్కెటింగ్ కమిటీ అధ్యక్షులు మనోజ్ కుమార్, నిజాంసాగర్, మహమ్మద్ నగర్ మండలాల కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, తహసీల్దార్ బిక్షపతి, సవాయిసింగ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సంచార చేపల విక్రయ వాహనాన్ని పంపిణీ చేసిన ఎమ్మెల్యే

నిజాంసాగర్: ఇందిరా మహిళా శక్తి పథకం కిందట పొందిన సంచార చేపల విక్రయ వాహనాన్ని ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు శనివారం పంపిణీ చేశారు. నిజాంసాగర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన షాది ముబారక్, కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే అజార్‌కు ఇందిరా మహిళా శక్తి ద్వారా సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. ఈ వాహనం ద్వారా గ్రామాలను తిరుగుతూ చేపలను విక్రయిస్తూ. లబ్దదారుడు ఆయన ఆకాంక్షించారు. ఇటీవల ఏల శ్రీకాంత్ మాతృమూర్తి ఏలే భువవ్వ మరణించినందున ఎమ్మెల్యే వారి కుటుంబాన్ని సందర్శించారు. మాతృమూర్తి చనిపోవడం పట్ల కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.


కల్యాణలక్ష్మీ చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

విద్యార్థులకు అర్థవంతమైన రీతిలో బోధన చేయాలి

● ఎంఈవో నాగేశ్వరరావు

బాన్సువాడటౌన్ , సెప్టెంబరు 6 (ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థవంతమైన రీతిలో బోధన చేయాలని బాన్సువాడ మండల విద్యాధికారి నాగేశ్వరరావు అన్నారు. శనివారం పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగిన టీఎల్ఎం మేళాలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు పాఠ్యాంశాలు బోధించేపుడు టీఎల్ఎం వాడాలని , అపుడే విద్యార్థులకు పూర్తి స్థాయిలో పాఠ్య సారాంశం అవగతమవుతుందన్నారు. ప్రతీ ఉపాధ్యాయుడు విద్యార్థుల సర్వతోముఖాభివృద్దికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు , ఉపాధ్యాయులు తదితరులున్నారు.

బీర్కూర్‌లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

బీర్కూర్: మండలంలోని అన్ని గ్రామాల ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇదిలా ఉండగా శనివారం బీర్కూర్ మండల పరిషత్ కార్యాలయంలో ఉత్తమ సేవలు అందించిన ఉపాధ్యాయులకు పిఆర్‌టీయూ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి, మెమంటోలు అందజేశారు. అలాగే లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.


బీర్కూర్‌లోఉపాధ్యాయులను సన్మానించిన దృశ్యం


సదాశివనగర్‌లో ఉపాధ్యాయులను సన్మానిస్తున్న లయన్స్ ప్రతినిధులు

గణేష్ మండలి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు సన్మానం

ఎల్లారెడ్డి: పట్టణ కేంద్రలోని టీచర్స్ కాలనీలో ఏర్పాటు చేసిన గణేష్ మండలి ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని కాలనీలో ఉన్న ఉపాధ్యాయులను రిటైర్డ్ ఉపాధ్యా యులను గణేష్ మండలి ప్రతినిధులు వివేకానంద జ్ఞాపికలతో శాలువా కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు విశ్వనాథం వినాయక ఉత్సవాల్లో ఉపాధ్యాయ దినోత్సవాన్ని గుర్తించి సత్కరించడం అభినందనీయమని అందరూ సర్వేపల్లి రాధాకృష్ణను ఆదర్శలను పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ నునుగొండ శ్రీనివాస్, అరవింద్ గౌడ్, వి. రాజేందర్ నాథ్, శ్రీనివాస్ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి విద్యార్థికి జీవిత మార్గ నిర్దేశం చేసేది గురువులే

సదాశివనగర్: ప్రతీ విద్యార్థి జీవితంలో ఎదగడానికి విద్య బోధన సమయంలో మార్గ నిర్దేశం చేసేది గురువులేనని లయన్స్ క్లబ్ అధ్యక్షుడు కొప్పుల నర్సారెడ్డి అన్నారు. శనివారం లయన్స్ క్లబ్ సదాశివనగర్ ఆధ్వర్యంలో గురుపూజోత్సవం, ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించి ప్రభుత్వ పాఠశాలల్లోని ఉత్తమ ఉపాధ్యాయులుగా సేవలందిస్తున్న ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ట్రెజరర్ కోతి లింబారెడ్డి, సభ్యులు చిట్టెపు రాములు, జనగామ గంగారెడ్డి, వైట్ల శ్రీనివాస్, గాదారి రాజారెడ్డి, లక్ష్మనర్సయ్య, వడ్ల రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

శ్రీవారి ఆలయంలో భక్తుల పూజలు

బీర్కూర్, సెప్టెంబరు 6 (ఆంధ్రజ్యోతి): బీర్కూర్ మండలం తిమ్మాపూర్ గ్రామ సమీపంలోని తెలంగాణ తిరుమల దేవస్థానంలో కొలువు దీరిన కలియుగ ప్రత్యక్ష దైవం వేంకటేశ్వర స్వామి వారిని అమ్మ వార్లను శనివారం భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలి వచ్చి దర్శించుకున్నారు. స్వామి వారికి అమ్మ వార్లకు ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. ఇదిలా ఉండగా నిజామాబాద్ జిల్లా పోతంగల్ మండలం కల్లూరు గ్రామానికి చెందిన దొనకంటి రామ్ రెడ్డి అన్నదాన కార్యక్రమం కోసం 25 వేల రూపాయల విరాళం ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఆలయ సన్నిధిలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.


టీటీడీలో దాతలకు తీర్థ ప్రసాదాలు అందజేస్తున్న దృశ్యం

విద్యార్థుల్లో సృజనాత్మకత శక్తిని వెలికితీయాలి

» నిజామాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్

కోటగిరి, సెప్టెంబరు 6 (ఆంధ్రజ్యోతి): ప్రపంచంలో అన్ని వృత్తులలోకెల్ల ఉపాధ్యాయ వృత్తి మహోన్నతమైనదని, తరగతి గదుల్లో విద్యార్థుల్లో సృజనాత్మకత శక్తిని వెలికితీయడంలో ఉపాధ్యాయులదే కీలకపాత్ర అని జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ పేర్కొన్నారు. కోటగిరి మండలంలోశనివారం జిల్లా విద్యాశాఖ అధికారి పర్యటించారు. ఎత్తొండ జిల్లా పరిషత్ పాఠశాలలో గ్రంథాలయాన్ని ప్రారంభించారు. ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేశారు. పలు రికార్డులను పరిశీలించారు. తరగతి గదులోకి వెళ్లి విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం కోటగిరి జిల్లా పరిషత్ పాఠశాలలో కిడ్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఆయన ప్రారంభించారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తరగతి గదుల్లో విద్యార్థుల మనస్తత్వాలు వేర్వేరుగా ఉంటాయన్నారు. వారిని సమన్వయం చేసుకుంటూ పాఠ్యంశాలు బోధించడంతో పాటు వారి అభ్యున్నతికి పాటుపడడంలో ఉపాధ్యాయుల పాత్ర మరువలేనిదన్నారు. ప్రభుత్వం విద్యాభివృద్ధికి ఏనలేని కృషి చేస్తుందన్నారు. ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలలు, ప్రైవేటు పాఠశాలకు దీటుగా పని చేస్తున్నాయన్నారు. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యతో పాటు మధ్యాహ్న భోజనం, పుస్తకాలు, దుస్తులు అందిస్తుందన్నారు. డిజిటల్ బోధన కొనసాగుతుందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు, చదువుకునే సమయంలో సమయాన్ని వృథా చేసుకోవద్దని సూచించారు. గడిచిన కాలం తిరిగి రాదని విలువైన సమయాన్ని వృథా చేయకుండా కష్టపడి చదువుకుని వివిధ రంగాలలో స్థిరపడాలని ఆయన సూచించారు. కిడ్స్ సభ్యులను ఈ సందర్భంగా ఆయన అభినందించారు. అనంతరం మండలంలోని ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో లోల శంకర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బర్ల సాయిలు, అలివేలు, పీఆర్‌టీయూ నాయకులు ఉదయ్ చంద్ర, గంగారాజు, శానం సాయిలు, అర్షద్ హుస్సేన్, రవీందర్, రాములమ్మ, పాషా తదితరులు పాల్గొన్నారు.


కోటగిరి జడ్పీ పాఠశాలలో ఉపాధ్యాయుడిని సన్మానిస్తున్న డీఈవో


దివ్యాంగ విద్యార్థులకు నిర్ధారణ పరీక్షలు చేస్తున్న వైద్యులు

విద్యార్థులకు దివ్యాంగ వైకల్య నిర్ధారణ పరీక్షలు

ఎల్లారెడ్డి, సెప్టెంబరు 6 (ఆంధ్రజ్యోతి): పట్టణం కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో శ నివారం ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు ఉచిత దివ్యాంగ వైకల్య నిర్ధారణ శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు శని వారం మండల విద్యా శాఖ అధికారి లింగాపురం రాజులు తెలిపారు. నిర్ధారణ పరీక్షల అనంతరం నిర్వాహకులు మాట్లాడుతూ అలింకో సౌజన్యంతో జిల్లా కలెక్టర్, విద్యాశాఖ సంయుక్త ఆధ్వ ర్యంలో ఎల్లారెడ్డి సెంటర్‌లో ఎల్లారెడ్డి, నాగిరెడ్డిపేట, లింగంపేట్, నిజాం సాగర్, మహమ్మద్ నగర్ మండలాలకు చెందిన 70 మంది విద్యార్థులకు ఉచిత దివ్యాంగ వైకల్య నిర్ధారణ శిబిరం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ శిబిరం ద్వారా వైద్య బృందంచే నిర్ధారణ పరీక్షలలో 0-18 సంవత్సరాల అవసరమైన దివ్యాంగ విద్యార్థులకు ఉచితంగా ట్రై సైకిల్, ఇయరింగ్ ఎంపర్మెంట్‌వంటి ఉపకరణాలను మార్చి నెలలో ప్రభుత్వ ఆదేశాల మేరకు అందజేయడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య బృందం ఉపాధ్యాయులు పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు పట్లోల్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.

గ్రామాల్లో కొనసాగుతున్న వైద్యశిబిరాలు


పెద్ద మల్లారెడ్డిలో వైద్య శిబిరం నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

భిక్కనూరు, సెప్టెంబరు 6 (ఆంధ్రజ్యోతి): జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రత్యే వైద్య శిబిరాలను నిర్వహించామని మండల వైద్యాధికారిణి యేమిమా అన్నారు. శనివారం మండలంలోని పెద్దమల్లారెడ్డి, కాచాపూర్, సిద్ధరామేశ్వరనగర్ గ్రామాల్లో ఈ ప్రత్యేక వైద్య శిబిరాలను నిర్వహించి అవసరమైన వారికి మందులు పంపిణీ చేశామని, తీవ్ర జర్వాలతో బాధపడుతున్న వారికి రక్తపరీక్షలు చేపడుతున్నామన్నారు. వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు స్వరూప, మాధవి, యాదమ్మ, వివిధ గ్రామాల ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

గురుకులంలో వైద్య పరిక్షలు


గురుకుల పాఠశాలలో వైద్యశిభిరం నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

బాన్సువాడ రూరల్, సెప్టెంబరు 6(ఆంధ్రజ్యోతి): మండలంలోని హన్మాజీపేట్ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం పరిధిలోని బోర్లం క్యాంప్ బాలికల గురుకుల పాఠశాలలో శనివారం ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాథమిక వైద్యులు ఇమ్రాన్ విద్యార్థినీలకు వైద్య పరిక్షలు నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థినీలు వ్యక్తిగత శుభ్రత పాటించి, తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఈవో రవి, సూపర్‌వైజర్ పాషా, డీఏన్‌లు యశోధ, దుర్గామణి, సావిత్రి, ఆశాలు పద్మ, సుచిత్ర పాల్గొన్నారు.

మిలాద్ ఉన్ నబీ సందర్భంగా రక్తదానం


బాన్సువాడ ఆస్పత్రిలో రక్తదానం చేస్తున్న యువకులు

బాన్సువాడ టౌన్ , సెప్టెంబరు 6 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని ప్రభుత్వాస్పత్రిలో హ్యూమానిటీ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో శనివారం యువకులు రక్తదానం చేశారు. ఆస్పత్రి సూపరింటెండెంట్ విజయలక్ష్మీ పాల్గొని మాట్లాడుతూ ప్రతీయేటా యువకులు రక్తదానం నిర్వహించడం అభినందనీయమన్నారు. రక్తదానంతో ప్రాణాలు కాపాడవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఏజాస్, సొసైటీ అధ్యక్షుడు షకీల్ , మౌలానా రిజ్వాన్ తదితరులున్నారు.

కుంగిన రోడ్డు గుంతల పూడ్చివేత


రోడ్డుకు మరమ్మతు పనులను చేస్తున్న అధికారులు

ఎల్లారెడ్డి రూరల్, సెప్టెంబరు 6 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని తిమ్మారెడ్డి, ఆజామాబాద్ గ్రామాల మార్గమధ్యలో గల చీమల వాగు వంతెనపై ఉన్న రోడ్డు ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కొట్టుకుపోయిన సంగతి తెలిసిందే. దీంతో మొరంతో తాత్కాలికంగా మరమతులు చేయగా రోడ్డు కుంగిపోయి గుంతలు ఏర్పడి రాకపోకలకు అంతరాయం ఏర్పడగా ఈ నెల 4న 'ఆంధ్రజ్యోతి'లో 'మరమ్మతులు సక్రమంగా చేయకపోవడంతో ఇబ్బందులు' అనే కథనం ప్రచురితమైంది. దీంతో స్పందించిన అధికారులు శనివారం మరోమారు బ్రిడ్జిపై గుంతలను మొరంతో పూడ్చి మరమ్మతు చేశారు. ప్రస్తుతం ఆ మార్గంలో రాకపోకలు సజావుగా సాగుతున్నాయి.

నేడు సంపూర్ణ చంద్రగ్రహణం

బాన్సువాడ టౌన్, సెప్టెంబరు 6 (ఆంధ్రజ్యోతి): బాద్రపద శుక్ల పౌర్ణమి ఆదివారం రాహుగ్రస్త సంపూర్ణ చంద్రగ్రహణం ఉంటుందని, ఈ గ్రహణం భారతదే శమంతటా కనిపిస్తుందని వేదపండితులు బొందుగుల పాటి మధుసూదనశర్మ తెలిపారు. గ్రహణ ప్రారంభకాలం రాత్రి 9 గంటల 56 ని.లు, గ్రహణ మధ్యకాలం రాత్రి 10 గంటల 59ని.లు, గ్రహణ మోక్షకాలం రాత్రి 1గంట 26ని.లు ఉంటుందన్నారు. ఈ గ్రహణం శతభిష, పూర్వాభాద్ర నక్షత్రముల నందు సంభవిస్తుంది. శతభిష, పూర్వాభాద్ర నక్షత్ర జాతకులు, కుంభరాశి వారు ఈ గ్రహణం వీక్షించరాదన్నారు. ముఖ్యంగా గ్రహణ సమయంలో భోజనం చేయరాదని తెలిపారు.

ఆలయాల మూసివేత

భిక్కనూరు, సెప్టెంబరు 6(ఆంధ్రజ్యోతి): సంపూర్ణ చంద్రగ్రహణం సందర్భంగా భిక్కనూరులోని సిద్ధరామేశ్వర ఆలయం ఆదివారం మధ్యాహ్నం 1 గంటల నుంచి సోమవారం ఉదయం సంప్రోక్షణ అనంతరం తెరవడం జరుగుతుందని ఆలయ అర్చకులు రామగిరి శర్మ శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివారం రాత్రి 9:56 గంటల నుండి అర్ధరాత్రి 01:26గంటల వరకు సంపూర్ణ చంద్ర గ్రహణం ఉంటుందన్నారు. భక్తులకు సోమవారం 8 గంటల నుంచి స్వామి వారి దర్శనం కల్పించడం జరుగుతుందన్నారు.

బీర్కూర్: మండలం తిమ్మాపూర్ గ్రామ సమీపంలోని తెలంగాణ తిరుమల దేవస్థానం ఆదివారం ఉదయం 11 గంటలకు ఆలయ ప్రధాన ద్వారాలు మూసి వేస్తామన్నారు. సోమవారం ఉదయం ఆరు గంటలకు సుప్రభాత సేవతో తెరిచి ఆలయ సంప్రోక్షణ అనంతరం ఉదయం 8 గంటల నుంచి దర్శనాలు ప్రారంభం అవుతాయని అర్చకులు తెలిపారు.

వినాయక సెలవిక

(5వ పేజీ తరువాయి)

ప్రజలకు ఎలాంటి అవాంతరాలు ఏర్పడకుండా జిల్లా అధికార బృందం కృషి చేసినందుకు బీజేపీ జిల్లా అధ్యక్షుడు నీలం చిన్నరాజులు, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాస్‌రావు, విశ్వహిందూ పరిషత్, గణేష్ ఉత్సవ సమితి సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

పోలీసుల భారీ బందోబస్తు

కామారెడ్డి జిల్లా కేంద్రంలో హైదరాబాద్‌లో మాదిరి పెద్ద ఎత్తున వినాయక నిమజ్జనోత్సవాలు జరగడంతో కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్, ఎస్పీ రాజేష్ చంద్రలు ప్రత్యేక చొరవ తీసుకున్నారు. ఏఎస్పీ చైతన్యరెడ్డి పర్యవేక్షణలో దాదాపు 300 మంది పోలీసులను విధుల్లో ఉంచి భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు. సమస్యాత్మక ప్రాంతాల్లో ప్రత్యేకంగా పోలీసు గుడారాలు వేయించి పర్యవేక్షించడంతో పాటు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా డ్రోన్ కెమెరాల ద్వారా నిమజ్జన కార్యక్రమాల రికార్డు చేయించారు.

భక్తులకు అల్పాహార సౌకర్యాన్ని కల్పించిన వివిధ సంఘాలు

కామారెడ్డిలో వినాయక శోభాయాత్రను తిలకించేందుకు వచ్చిన భక్తులకు జేపీఎన్ రోడ్డు, సుభాష్‌రోడ్డు, పెద్దబజార్, తిలక్‌రోడ్డులలో అల్పాహార సౌకర్యాలు ఏర్పాటు చేశారు. షబ్బీర్‌అలీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో భక్తులకు పులిహోర, నీళ్ల ప్యాకెట్లను ఇందిరాచౌక్ వద్ద ఏర్పాటు చేయడంతో భక్తులకు ఎంతో సౌకర్యం కల్గింది.

రెండు చోట్ల అపశ్రుతి

వినాయక నిమజ్జనం సందర్భంగా కామారెడ్డి మండల పరిధిలో రెండు చోట్ల అపశ్రుతి ఏర్పడింది. కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఇందిరానగర్ కాలనీలో ఇందిరానగర్ యువజన సంఘం వినాయకుని నిమజ్జనానికి తరలించే ప్రయత్నంలో క్రేన్ ద్వారా ట్రాక్టర్‌లో పెట్టేందుకు మూడు సైడ్‌లు బెల్ట్‌లు పెట్టారు. వెనుక భాగంలో బెల్ట్ ఊడిపోవడంతో ఒక్కసారిగా వినాయక విగ్రహం కింద పడిపోయింది. ఆ సమయంలో వినాయక విగ్రహం వెనుక భాగంలో దాదాపు పది మంది వరకు యువకులు ఉన్నారు. లింబాద్రి అనే యువకునికి రెండు కాళ్లు ఫ్యాక్చర్ కాగా, తారక సాయి అనే యువకుడి చేయి విరగడంతో పాటు వెన్నెముక భాగంలో క్రాక్ రావడంతో హైదరాబాద్‌కు చికిత్స నిమిత్తం తరలించినట్లు స్థానికులు తెలిపారు. దోమకొండ మండలానికి చెందిన పలువురు వినాయక నిమజ్జనానికి రామారెడ్డి మండలం నుంచి ట్రాక్టర్ ట్రాలీని దోమకొండకు తరలిస్తుండగా క్యాసంపల్లి వద్ద జాతీయ రహదారిపై గుర్తు తెలియని లారీ ఢీకొనడంతో నలుగురు యువకులకు తీవ్ర గాయాలయ్యాయి.

బీసీ రిజర్వేషన్‌ల బహిరంగ సభ

(5వ పేజీ తరువాయి)

హైదరాబాద్‌లోని షబ్బీర్‌అలీ నివాసంలో మంత్రులు బహిరంగసభపై చర్చలు జరిపారు. ఆదివారం కామారెడ్డిలో ఇన్‌చార్జ్ మంత్రి సీతక్క ఆధ్వర్యంలో ఉమ్మడి నిజామాబాద్ జిల్లాల ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ముఖ్యనేతల సన్నాహక సమావేశాన్ని నిర్వహించనున్నారు.

గత ఎన్నికల్లో కామారెడ్డిలోనే బీసీ డిక్లరేషన్

అసెంబ్లీ ఎన్నికల్లో కామారెడ్డి నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, బీఆర్‌ఎస్ అభ్యర్థిగా మాజీ సీఎం కేసీఆర్ పోటీ చేయడంతో కామారెడ్డి రాజకీయాలకు కేంద్ర బిందువుగా మారింది. అన్ని రాజకీయ పార్టీలు కామారెడ్డి మీదే దృష్టి సారించాయి. అధికారంలోకి వస్తే బీసీ డిక్లరేషన్ అమలు చేస్తామంటూ అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చింది. కామారెడ్డిలోని ఇందిరాగాంధీ స్టేడియంలో నిర్వహించిన బహిరంగసభలో కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధిరామయ్య, అప్పటి పీసీసీ అధ్యక్షుడు, ప్రస్తుత సీఎం రేవంత్‌రెడ్డి బీసీ డిక్లరేషన్‌ను ప్రకటించారు. అధికారంలోకి వస్తే బీసీల కోసం ఏం చేస్తామో ఆ డిక్లరేషన్‌లోనూ వివరించారు. కామారెడ్డిలో ఉద్దండులు పోటీ చేయడంతో ప్రచారం హోరాహోరీగా సాగింది. ఆ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి కాటిపల్లి వెంకట రమణారెడ్డి ఇద్దరు ఉద్దండులను ఓడించి సంచలనం సృష్టించారు. అయితే కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో ఇచ్చిన బీసీ డిక్లరేషన్ హామీని నెరవేర్చేందుకు ప్రభుత్వం అడుగులు వేస్తోంది.

కామారెడ్డి వేదికగానే బీసీ రిజర్వేషన్ల ఆమోదంపై బహిరంగసభ

బీసీ డిక్లరేషన్‌పై కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేస్తుందని అమలు చేయకుండా బీసీలను మోసం చేసిందంటూ ప్రధాన ప్రతిపక్షాలైన బీఆర్‌ఎస్, బీజేపీలు ఆరోపణలు చేస్తూ వస్తున్నాయి. స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌లు కల్పించడంపై కాంగ్రెస్ చట్టసభల్లో తీర్మానం చేసింది. అయితే అమలు కాని హామీపై ఏదో నామమాత్రంగా తీర్మానం చేసి చేతులు దులుపుకుందని ప్రతిపక్షాలు విమర్శిస్తున్నాయి. అదేవిధంగా బీసీ రిజర్వేషన్ల హామీని కాంగ్రెస్ నెరవేర్చలేదంటూ బీఆర్‌ఎస్ ఉద్యమానికి సిద్ధమైంది. కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో, శాసనమండలిలో బీసీ రిజర్వేషన్లపై చట్టం చేసి ఏకగ్రీవ తీర్మానం చేసింది. బీసీ రిజర్వేషన్లను అమలు చేసినందుకు ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీతో బహిరంగసభ నిర్వహించాలని కాంగ్రెస్ గత కొన్ని రోజులుగా భావిస్తూ వస్తోంది. ఇటీవల కాలంలో ప్రతిపక్షాలు విమర్శలను, ఆరోపణలు చేస్తుండడంతో వాటిని తిప్పికొట్టేందుకు గత ఎన్నికల్లో ఎక్కడైతే బీసీ డిక్లరేషన్‌ను ప్రకటించామో అక్కడే చట్టసభల్లో బీసీ రిజర్వేషన్ల ఆమోదంపై సంబరాలు జరిపి బహిరంగ సభ నిర్వహించారని కాంగ్రెస్ భావిస్తున్నట్లు తెలిసింది. కామారెడ్డి వేదికగానే కాంగ్రెస్ అగ్రనేతలైన మల్లిఖార్జున్‌కార్గే, రాహుల్‌గాంధీ, సీఎంలు రేవంత్‌రెడ్డి, సిద్ధిరామయ్యలతో బహిరంగసభ నిర్వహించాలని నిర్ణయించింది. ఈ బహిరంగసభతో ప్రతిపక్షాల ఆరోపణలు,విమర్శలకు కాంగ్రెస్ చెక్ పెట్టనున్నట్లు తెలుస్తోంది.

నేడు ఉమ్మడి జిల్లా నేతలతో సన్నాహక సమావేశం

బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌లు అమలు చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం చట్టం తీసుకురావడంతో పాటు శాసనసభ, శాసనమండలిలో ఏకగ్రీవ తీర్మానం చేసింది. దీంతో బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ సంబరాలు జరపాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా కాంగ్రెస్ అగ్రనేతలు మల్లికార్జున్ కార్గే, రాహుల్‌గాంధీలతో కామారెడ్డిలోనే బహిరంగసభ నిర్వహించేందుకు ఆ పార్టీ భావిస్తోంది. ఈ బహిరంగసభ ఏర్పాట్ల కోసం శనివారం హైదరాబాద్‌లోని ప్రభుత్వ సలహాదారు షబ్బీర్‌అలీ నివాసంలో మంత్రులు సీతక్క, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్‌లు సమావేశమై చర్చించారు. ఆదివారం ఇన్‌చార్జ్ మంత్రి సీతక్క ఆధ్వర్యంలో టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్‌లు కామారెడ్డిలోని శుభం కన్వెన్షన్‌లో ఉమ్మడి నిజామాబాద్ జిల్లాల ఎమ్మెల్యేలు సుదర్శన్‌రెడ్డి, భూపతిరెడ్డి, మదన్‌మోహన్‌రావు, లక్ష్మీకాంతారావు, పోచారం శ్రీనివాస్‌రెడ్డిలతో పాటు ముఖ్య నేతలతో సన్నాహక సమావేశం నిర్వహించనున్నారు. ఈ సమావేశంలో సభ ఏర్పాట్లపై ముఖ్యనేతలతో మంత్రులు, ఎమ్మెల్యేలు చర్చించనున్నారు.

గంగమ్మ ఒడికి గణనాథులు..


వినాయకుడికి పూజలు నిర్వహిస్తున్న ప్రభుత్వ సలహాదారు పోచారం


మద్నూర్‌లో అతిపెద్ద విగ్రహం నిమజ్జనానికి తరలిస్తున్న దృశ్యం


పెద్ద హనుమాన్ మందిర్ పూజలు చేస్తున్న ఆగ్రోస్ చైర్మెన్

బాన్సువాడటౌన్/మద్నూర్/లింగంపేట/బిచ్కుంద/దోమకొండ,సెప్టెంబరు 6(ఆంధ్రజ్యోతి):బాన్సువాడ పట్టణంలో శనివారం గణేశ్ నిమజ్జనోత్సవం ఘనంగా సాగింది. రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాస్‌రెడ్డి, ఆగ్రోస్‌చైర్మెన్ కాసుల బాల్‌రాజ్‌లు పాల్గొన్నారు. వినాయకుడికి ప్రత్యేక పూజలు చేపట్టారు. అనంతరం చిన్నారులతో కలిసి స్టెప్పులేశారు. కోలాటాలాడుతూ అందరితోనూ సరదాగా గడిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతీయేటా బాన్సువాడ వినాయక ఉత్సవాలు ఘనంగా జరుగుతాయని, ప్రజలందరినీ చల్లగా చూడాలని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఉన్నారు. ఉమ్మడి మద్నూరు మండలంలో 11 రోజులపాటు వాడవాడల గ్రామాల్లో ఆధ్యాత్మిక సందడి చేసిన మహాగణపతి భక్తకోటి నుంచి శనివారం గంగమ్మ ఒడికి చేరుకున్నాడు. మండల కేంద్రంలో విగ్రహాల నిమజ్జనోత్సవం సందడి అర్ధరాత్రి వరకు కొనసాగి ఆడంబరముగా ముగిసింది. గణపతి బప్పా మోరియా మంగళ మూర్తి మోరియా గణేష్ మహారాజ్ కీ జై అంటూ భక్తుల మిందంటే నినాదాలు మారు మ్రోగాయి. ప్రత్యేకంగా అలంకరించిన వాహనాల్లో భారీ గణపయ్యలను ఉంచి మంగళ వాయిద్యాల యువకుల కేరింతలు, చిన్నారుల ఆట పాటలు మహిళల కోలాటాలతో, పండరీపూర్ మహారాజుల భజన కీర్తనలతో నిమజ్జనం నేత్రపర్వంగా కొనసాగింది. మద్నూర్ మండల కేంద్రంలో నిమజ్జన వేడుకలను అధికారులు ప్రజాప్రతి నిధుల మధ్య లాంఛనంగా ప్రారంభించారు. మద్నూర్ మండల కేంద్రంలోని ప్రధాన వీధుల గుండా గణపయ్యల ఊరేగింపు నిర్వహించి మైసమ్మ చెరువులు నిమజ్జనం చేశారు. పెద్ద సైజులో ఉన్న గణనాథులను క్రేన్ ద్వారా చెరువులో నిమజ్జనం చేశారు. నిమజ్జన సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మద్నూర్ ఎస్సై విజయ్ కొండ తన సిబ్బందితో భారీ బందోబస్తు ఏర్పాటు చేయగా, తహ సిల్దార్ ముజీబ్, ఎంపీడీవో రాణి స్థానిక నాయకులు నిమజ్జన కార్యక్రమంలో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకున్నారు. మండల కేంద్రానికి చెందిన ఆయా పార్టీ ముఖ్య నాయకులు నిమజ్జనంలో భక్తులకు ఇబ్బందులు కలగకుండా దగ్గరుండి సౌకర్యాలను కల్పించారు.

వినాయకుడికి ప్రత్యేక పూజలు

బాన్సువాడటౌన్: పట్టణంలోని వినాయక మండపాల వద్ద శనివారం రాష్ట్ర ఆగ్రోస్ చైర్మెన్ కాసుల బాల్‌రాజ్ నాయకులతో కలిసి వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక పెద్ద హనుమాన్ మందిరం , పాతబాన్సువాడలతో పాటు వివిధ వినాయక మండపాలను ఆయన సందర్శించారు. మండపాల నిర్వహకులు ఆగ్రోస్ చైర్మెన్‌ను శాలువాతో సత్కరించి ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో గోపాల్‌రెడ్డి , నార్ల సురేశ్ , మోహన్‌నాయక్ , ఏజాస్ , శ్రీనివాస్ , ఖాలేక్ , అఫ్రోజ్ తదితరులున్నారు.

యువ ఆర్గనైజేషన్‌కు మట్టి గణపతి అవార్డు

లింగంపేట మండల కేంద్రంలోని యువయూత్ ఆర్గనైజేషన్‌కు జ్ఞాన వికాస భారతి క్రీడా సాహితీ సాంస్కృతిక సేవా సంస్థ ఆధ్వర్యంలో మట్టి గణపతి అవార్డును యూత్ అధ్యక్షుడు శ్రీకాంత్ అందుకున్నారు. జ్ఞాన వికాస భారతి క్రీడా సాహితీ సాంస్కృతిక సేవా సంస్థ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ప్రతీ ఉమ్మడి జిల్లాకు ఒక అవార్డును అందజేస్తున్నారు. అవార్డులలో బాగంగా గత 15సంవత్సరాలుగా మట్టి గణపతులను తయారుచేసి ఇంటింటికి మట్టి గణపతును పంపిణీ చేస్తూ ప్లాస్టిక్, రంగులతో, ప్లాస్టర్ ఆఫ్ ప్యారీస్‌తో తయారు చేసిన గణపతును వాడవద్దు అంటు ప్రచారం చేస్తున్నందుకు పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తున్నందుకు ఈ అవార్డును రాష్ట్ర వ్యవసాయ కమీషన్ మెంబర్ కేవీఎన్ రెడ్డి చేతుల మీదుగా హైదరాబాద్‌లోని ఎల్‌బీనగర్‌లో అందుకున్నారు.

లింగంపేట మండల కేంద్రంలోని ఆలయాల్లో, కుల సంఘాలు, యువజనసంఘాలు, యుకులు ఏర్పాటు చేసిన ప్రత్యేక మండపాల్లో కొలువుదీరి 9 రోజుల పాటు పూజలందుకున్న గణనాధులకు శుక్రవారం సాయంత్రం వాహనలను పూలతో అలంకరించి శోభయాత్రను ప్రారంభించారు. శనివారం రాత్రివరకు శోభాయాత్ర కొనసాగుతూనే ఉంది. యువతీ, యువకులు, మహిలలు బ్యాండ్ మేళాలతో నృత్యా లు చేస్తూ వినాయకునికి వీడుకోలు పలుకారు.

బ్యాండ్‌బాజాలు,డప్పుచపుళ్లతో నృత్యాలు

బిచ్కుందలో 11 రోజుల పాటు పూజలు అందుకున్న గణనాథుడి నిమజ్జన కార్యక్రమాన్ని కనుల పండుగగా శోభాయాత్ర నిర్వహించారు.శనివారం గణేష్ నిమజ్జన శోభాయాత్రను మండల కేంద్రంలోని గణేష్ మందిర్ నుండి సర్వజనిక్ గణనాథుడి శోభయాత్రతో ప్రారంభమై వరుసక్రమంలో వాహనాలు తరలివెళ్లాయి. బ్యాండ్‌బాజాలు,డప్పుచపుళ్లతో నృత్యాలు చేస్తు శోభాయాత్ర కొనసాగింది. పాతబస్టాండ్, గాంధీచౌక్, ఉరడమ్మగల్లి,మఠం గల్లి, కిందిగల్లి మినిట్యాంక్‌బండ్,కమ్మరి చెరువులో నిమజ్జనంచేశారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు.

పోలీసులు గట్టి బందోబస్తు

దోమకొండ:దోమకొండ మండల కేంద్రంలో శనివారం గణేష్ నిమజ్జనాన్ని ఆయా వినాయక మండపాల నిర్వహకులు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం రాత్రి నుంచి మొదలై వినాయకులు సిరియల్ ప్రకారం కొనసాగాయి. యువకులు నృత్యాలు చేస్తూ ముందుకు సాగారు. స్థానిక కుడి చెరువులో నిమజ్జనం చేశారు. పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు.


చిన్నారులతో కలిసి స్టెప్పులేస్తున్న పోచారం


మద్నూర్‌లో సార్వజనిక్ వినాయకుని భజన కీర్తనలు


బాన్సువాడలో వినాయకుడి శోభాయాత్ర నిర్వహిస్తున్న దృశ్యం


అవార్డును అందుకుంటున్న యువ యూత్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు


హౌసింగ్ బోర్డు కాలనీలో నృత్యం చేస్తున్న చిన్నారులు


ఒకే రకమైన దుస్తులు వేసుకున్న యువకులు

సీసీ రోడ్డు వేశారు.. మొరం వేయడం మరిచారు




అంకోల్ గ్రామంలో సీసీ రోడ్డుకి ఇరువైపులా మొరం వేయకుండా వదిలేసిన కాంట్రాక్టర్

నసురుల్లాబాద్,సెప్టెంబరు 6(ఆంధ్రజ్యోతి): నస్రులాబాద్ మండలం లోని అంకోల్ గ్రామంలోని ప్రధాన వీధులలో లక్షలు వెచ్చించి సిసి రోడ్లువేశారు.కానీసంబంధితఅధికారుల పట్టింపులేని తనంతో మొర్రం వేయడం మరిచారు. దీంతో నిత్యం ద్విచక్ర వాహనాలపై నుండి పడి గ్రామ ప్రజలు గాయాల పాలవుతున్నారు. కాంట్రాక్టర్‌నిర్లక్ష్యం వల్ల ఈపరిస్థితిదాపురిం చిందని గ్రామప్రజలు ఆగ్రహంవ్యక్తంచేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు పట్టిం చుకో ని అంకోల్‌లో సిసి రోడ్డు వేసిన దగ్గర మొరం పోయించాలనిగ్రామప్రజలు కోరుతున్నారు.

జంగంపల్లి పల్లె ప్రకృతి వనంలో అసాంఘిక కార్యకలాపాలు

● ఆగ్రహం వ్యక్తం చేస్తున్న కాలనీవాసులు


ప్రకృతి వనం మద్యం సీసాలు

భిక్కనూరు, సెప్టెంబరు 6(ఆంధ్రజ్యోతి): భిక్కనూరు మండలంలోని జంగంపల్లి గ్రామంలో హనుమాన్ ఆలయం ఎదురుగా ఉన్న పల్లె ప్రకృతి వనం అసాంఘిక కార్యకలపాలకు అడ్డాగా మారుతుందని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పల్లె ప్రకృతి వనంలో రాత్రి కాగానే మద్యం సిట్టింగ్‌లు చేస్తూ పలువురు నానా హంగామా సృష్టిస్తున్నారని ఆరోపించారు. హనుమాన్ ఆలయం ఎదురుగా ఉన్న పల్లెప్రకృతి వనంలో కుప్పలు కుప్పలుగా మద్యం బాటిళ్లు, కండోమ్‌లు ఉంటున్నాయని, దిని ముందు నుండి రాత్రి వేళల్లో మహిళలు, యువతులు వెళ్లాలంటే భయాందోళనకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే గ్రామపంచాయతీ సిబ్బంది ఈ పల్లెప్రకృతి వనంలో పిచ్చి మొక్కలను తొలగించి శుభ్రం చేయాలని, దినిలో మద్యం సేవించే వారిని గుర్తించి కఠినచర్యలు తీసుకోవాలని కోరారు. లేనియెడల ఆందోళన కార్యక్రమాలను చేపడుతామని హెచ్చరించారు.

ఉపాధ్యాయుల చేతుల్లోనే దేశ భవిష్యత్తు

కామారెడ్డి రూరల్, సెప్టెంబరు 06 (ఆంధ్రజ్యోతి): కామారెడ్డి పట్టణంలోని రోటరి క్లబ్ ఆఫ్ కామారెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని నేషన్ బిల్డర్స్ అవార్డ్స్ 2025 కార్యక్రమాన్ని రోటరీ క్లబ్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈవో ఎల్లయ్య మాట్లాడుతూ ఉపాధ్యాయుల చేతుల్లోనే దేశ భవిష్యత్తు దాగి ఉందని అంకితభావంతో విధులను నిర్వర్తించి ఉపాధ్యాయ వృత్తికి న్యాయం చేయాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో పేద విద్యార్థులు తమ పిల్లలను ఎన్నో ఆశలు, ఆశయాలతో పంపిస్తారని వారి ఆశయాలు ఆకాంక్షలు నెరవేరే విధంగా ఉపాధ్యాయులు విద్యా బోధన చేసి ఆదర్శంగా నిలిచి సమాజం అభివృద్ధికి బోధపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ డాక్టర్ జైపాల్‌రెడ్డి, అధ్యక్షుడు శంకర్, ప్రధాన కార్యదర్శి సబ్బని కృష్ణహరి, కోశాధికారి పర్ష వెంకటరమణ,పాల్గొన్నారు.

బస్వాపూర్‌లో బ్రిడ్జి మరమ్మతులు

భిక్కనూరు, సెప్టెంబరు 6(ఆంధ్రజ్యోతి): భిక్కనూరు మండలంలోని బస్వాపూర్ గ్రామంలో హరిజనవాడకు వెళ్లె దారిలో గల బ్రిడ్జి కట్ట ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దెబ్బతినగా శనివారం అధికారులు మరమత్తు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు తుడుం జీవన్ మాట్లాడుతూ భారీ వర్షాలకు బ్రిడ్జి కట్ట దెబ్బతిని ప్రమాదకరంగా ఉండటంతో గ్రామానికి రాకపోకలు నిలిచిపోగా చుట్టూ తిరిగి వెళ్లాల్సి వస్తుంది. ఈ విషయాన్ని ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్‌అలీ దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి అధికారులను పంపించి పనులను ప్రారంభయమ్యేలా కృషిచేశారని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు సిద్దరాములు, నాయకులు ఎల్లం, బాబు, తదితరులు పాల్గొన్నారు.

గోమాతకు అంతిమ సంస్కారం

బాన్సువాడ రూరల్, సెప్టెంబరు 6(ఆంధ్రజ్యోతి): బాన్సువాడ మండలంలోని ఇబ్రహీంపేట్ గ్రామంలో శ్రీ నిలయం రైస్‌మిల్‌కు చెందిన ఆవు(గోమాత) అనారోగ్యంతో శనివారం మృతి చెందింది. దింతో స్థానికుల సహాయంతో రైస్‌మిల్ కార్మికులు హిందు సంప్రదాయం ప్రకారం గోమాతకు స్నానం చేయించి కుంకుమ, పసుపు, పూలతో అలంకరించి ట్రాక్టర్‌లో తీసుకెళ్లి గంగా జలాభిషేకంతో వేదమంత్రోచ్చరణల నడుమ అంతిమ సంస్కారం చేశారు.

కలెక్టరేట్‌లో ఏఈవో బస్వరాజ్‌కు నివాళ్లు

కామారెడ్డిటౌన్,సెప్టెంబరు 6(ఆంధ్రజ్యోతి): కామారెడ్డి కలెక్టరేట్ ఆవరణలో శనివారం టీఎన్‌జీవోస్ ఆధ్వర్యంలో గుండెపోటుతో మృతిచెందిన ఏఈవో బస్వరాజ్‌కు వ్యవసాయశాఖ ఉద్యోగులు ఘన నివాళ్లు అర్పించారు.ఈ సందర్భంగా టీఎన్‌జీవోస్ జిల్లా అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో పలు సమస్యలతో ఉద్యోగులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఏఈవో భార్యకు కారుణ్యనియామకం ద్వారా ఉద్యోగం కల్పించాలని, ఆర్థిక సాయం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో టీఎన్‌జీవోస్‌కార్యదర్శి నాగరాజు,కోశాధికారి దేవరాజు, గౌరవ అధ్యక్షుడు చక్రధర్, ఏఈవో సంఘం జిల్లా నాయకులు శ్రావన్‌కుమార్, రాకేష్, శ్రీనివాస్‌రెడ్డి, దయానంద్, శ్రీనివాస్, ముఖిద్ పాల్గొన్నారు.

ఆంజనేయ స్వామి ఆలయంలోపూజలు

కామారెడ్డి రూరల్, సెప్టెంబరు 06 (ఆంధ్రజ్యోతి): కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని అడ్లూర్ గ్రామ శివారులో గల శ్రీ బంగారు కొండ ఆంజనేయ స్వామి ఆలయంలో శనివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం నుంచి భక్తులు ఆలయానికి చేరుకొని ఆంజనేయ స్వామి వారికి అర్చనలు, అభిషేకాలు, చంద్రం పెట్టుట వంటి పూజల కార్యక్రమాలు చేపట్టారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదన వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజరులు, భక్తులు పాల్గొన్నారు.

సినిమా గైడ్

కామారెడ్డి
ప్రియ 70- గాటి
ప్రియ 35- మదరాసి
దర్శన్- బాగి - 4

బాన్సువాడ

మహేశ్వరి	ఘాటీ
వెంకటేశ్వర	మదరాసి

చికెన్ ధరలు

రకం	సుగుణ	వెన్‌కాబ్
లైవ్	రూ.160	రూ.170
స్కిన్	రూ.200	రూ.210
స్కిన్‌లెస్	రూ. 220	రూ.230